## కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణ రాష్ట్రాభివృద్ధి



2లో.. శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క)




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 4, అక్టోబర్ 2024 | 16 పేజీలు


# రోహిణి పర్మిషన్లన్నీ బూటకమే..?

2 లో..






సర్టిఫికెట్లన్నీ తప్పుల తడక...?

కట్టిన బంగ్లాలు ఎన్ని?

లెక్కల్లో చూపించినవి ఎన్ని..?

తనిఖీలు లేకుండానే "ఫైర్" సర్టిఫికెట్ల జారీ

డీఎంహెచ్వోకు పాత ఫైర్ సర్టిఫికేట్‌తో టోకరా...

మాముళ్ల మత్తులో ఫైర్, డీఎంహెచ్వో

వివరాలు అడిగితే ధమాయించుడు

గతంలో ఫైర్ యాక్సిడెంట్ జరిగిన మార్పురాలేదు

ఇటీవల పట్టుబడ్డ ఎక్స్పైరీ డేట్ మందులు

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 3,ప్రభాతవార్త:** కుక్క తోక చక్కగా కానట్టు, రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పరిస్థితి కూడా అంతే, గతంలో ఫైర్ యాక్సిడెంట్ జరిగిన బుద్ధి మారలేదు. ఇటీవల అవుట్ డేటెడ్ మందులు అమ్మి పట్టుబడ్డ తీరు మారలేదు. చెడుకు అంతం చెప్పాలని వార్త గత కొన్ని రోజులుగా రోహిణి ఆసుపత్రి పనితీరును పరిశీలించడం జరిగింది. హాస్పిటల్‌కు ఏఏ అధికారి ఏ విధంగా సహాయపడ్డాడు. వాటికి సంబంధించిన సర్టిఫికేట్లు జారీప్రక్రియ కులంకుశంగా పరిశీలించాక ఈ వార్త ప్రచురించడానికి ముందుకు వచ్చింది. రోహిణి ఆసుపత్రి మొదటి నుండి వార్తల్లో ఉంటుంది. రోహిణి ఆసుపత్రికి మేనేజింగ్ డైరెక్టర్లు కొంచెం ఎక్కువ మంది సభ్యులే. అందునా అందరూ పలుకుబడిన వారే. కాబట్టి అటువైపు ఈ అధికారిగానీ ఈ మీడియా గానీ కన్నెత్తి చూడలేదు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని డబ్బులతో కొనడం ఆనవాయితి అయింది.

### - సర్టిఫికేట్లు అన్ని తప్పుల తడక -

రోహిణి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ పర్మిషన్‌కు సంబంధించిన సర్టిఫికేట్లు అన్ని తప్పులే. ఆర్‌సినెంబర్. హెచ్‌వో/ డిఎఫ్ఓ/ఇ.133670/జిడబ్ల్యూఎంసి/హెచ్ఎస్‌పిటిఎల్/23.01.2024 ఇట్టి సర్టిఫికేట్ వరంగల్ మున్సిపల్ ఫైర్ అధికారి శ్రీ రోహిణి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంటినెంబర్.2-5-742 సుబేదారి,హనుమకొండ పేరున జారి చేశారు. ఇది ప్రతి 5 సంవత్సరాలకు ఒక్కసారి జారీ చేయడం జరుగుతుంది. ఇట్టి సర్టిఫికేట్‌లో మొత్తం తప్పులే దొర్లాయి. రోహిణి ఆసుపత్రికి 3 బ్లాక్‌లు కాగా, కేవలం ఒక్క బ్లాకు ఉన్నట్టు పేపర్‌లో చూపెట్టి, పర్మిషన్ తీసుకున్నారు, వారు ఇచ్చారు. అధికారిన ఫిల్డ్ ఎంక్వైరీ చేయకుండా మూములు తీసుకొని జారి చేసినట్టు తెలుస్తుంది.

# రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న ఇండియన్ మేనేజర్

జయ్యారంలో బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో పెడుతున్న మేనేజర్

క్రాప్‌లోన్ కొరకు చెప్పులు అరిగేలా తిరుగుతున్న రైతులు

అంతా నా ఇష్టం.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి

రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మేనేజర్

2 లో..




**చిన్నగూడూరు,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ చేస్తున్న క్రమంలో కొంతమంది బ్యాంకు అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారు. మండలంలోని జయ్యారం గ్రామంలో ఇండియన్ బ్యాంకు మేనేజర్ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

## ప్రణాళిక బద్దంగా ధాన్యం కొనుగోలు చేయాలి



16లో..

ధాన్యం కొనుగోలుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్లు, అధికారులతో సీఎం రేవంత్ ఆదేశాలు

**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త**

పక్కా కార్యచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి, హైదరాబాద్‌లోని సచివలయం..

# రోహిణి పర్మిషన్లన్ని బూటకమే...?



మొదటిపేజీ తరువాయి

### డియంఅండ్‌హెచ్ఓకు పాత ఫైర్ సర్టిఫికేట్‌తో టోకరా

ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి హాస్పిటల్ రెన్యువల్ చేయవలసి ఉంటుంది. అట్టి రెన్యువల్‌లో తీసుకోవాల్సిన సర్టిఫికేటల్లో ఫైర్ సర్టిఫికేట్ అతి ప్రాముఖ్యత, అట్టి సర్టిఫికెట్‌ని హాస్పిటల్ సిబ్బంది 2018 జులై నెలలో ఇచ్చిన పాత సర్టిఫికెట్ జత చేసి రెన్యువల్ చేసుకున్నట్టు డియంఅండ్‌హెచ్‌వో సిబ్బంది తగు ఆధారాలతో చూపెట్టారు. 2018లో ఒక బంగ్లా ఉండగా అట్టి బంగ్లాకు ఫైర్ అధికారులు ఇచ్చిన సర్టిఫికేట్ 2024లో అదే సర్టిఫికెట్ రెన్యువల్‌కు వాడారు. ఇదంతా డియంఅండ్‌హెచ్‌వో అధికారులు సిబ్బంది చూసినప్పటికి మాములు మత్తులో తూలి ఆడారు.

### వివరాలు అడిగిన వార్త ప్రతినిధినీ ధమాయించడం

రోహిణి ఆస్పత్రి తీరుపై సంబంధిత డియంఅండ్‌హెచ్‌వో (పాత అధికారి)నీ సంప్రదించగా ధమాయించి వివరాలు చాలా గోప్యంగా ఉంచారు. చివరకు ఆధారాలు సాధించాక, అసలు విషయాన్ని దాటవేశారు. అప్పుడేదో ఇచ్చాం ఇప్పుడు నాకు గుర్తు లేదు అని చెప్పడం హాస్యాస్పదం. మరో అధికారి (ఫైర్) ఒక్కడే తానంతై తన కార్యాలయంలో ఎవరి కంటపడకుండా సర్టిఫికెట్ జారీలో మాముళ్లు ఒక్కడే తీసుకుంటున్నట్టు మిగిలిన సిబ్బంది వార్త ప్రతినిధితో వాపోయారు.

### కలెక్టర్ చొరవ చూపాలి

తప్పుల తడకతో నడుస్తున్న రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సర్టిఫికెట్లన్నీ పరిశీలించి తగు చర్య తీసుకుంటారని జిల్లా నగర ప్రజలు ఆశిస్తున్నారు. అదే మాదిరిగా గతంలో జరిగిన మాదిరిగా ఫైర్ ఆక్సిడెంట్ మరల జరగకుండా, ఔటేటెడ్ మందులు పేషెంట్లకు ఇవ్వకుండా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటారని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

### పాత బిల్డింగ్‌తోనే పర్మిషన్

రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఉన్నపాత బిల్డింగ్ వున్నట్టు చూపిస్తూ రెన్యువల్ చేస్తున్నారు. పాత బంగ్లాకు ఆనుకొని రెండు బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు జరిగాయి. అది జరిగి 5 సంవత్సరాలు గడిచినా పర్మిషన్‌లు తీసుకోకుండా అధికారులకు మాములు ఇస్తూ కాలం నెట్టుకొస్తున్నారు. మాకేమి అడ్డులేదని అందరూ మా చెప్పు చేతల్లో వుంటారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని భవిష్యత్‌లో ఎలాంటి సంఘటనలు, అనర్దాలు జరగకుండా ఇప్పటికైనా సరి చేయాలని వరంగల్ నగర వాసులు అంటున్నారు.

### చెప్పిన వినిపించు కోవడం లేదు

### డిఎఫ్ఓ శంకర్ లింగం

పలు మార్లు రోహిణి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం కు చెప్పిన వినిపించు కోవడం లేదన్నారు.పాత బిల్డింగ్ నే చూపించమి వొత్తిడి చేస్తున్నారు అని చెప్పారు. అక్కడ మల్టి బిల్డింగ్ ఉన్న వాటికి సంబంధించిన పర్మిషన్ చూపెట్టలేదన్నారు.వారి వొత్తిడి వల్ల పాత బిల్డింగ్ కు మాత్రమే తాను పర్మిషన్ ఇచ్చాను అని తెలిపారు. కానీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ లో 2017 పర్మిషన్ కాపీ ఇచ్చినట్టు సమాచారం అన్నాడు.



# రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న ఇండియన్ మేనేజర్

మొదటిపేజీ తరువాయి

క్రాప్‌లోన్ కోసం బ్యాంకు వెళితే మూడు,నాలుగు నెలలు అయాని ఇంత వరకు క్రాప్ లోన్ మంజూరు చేయకుండా రైతులను గొసపెడుతున్న బ్యాంక్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలంటున్నారు. ఇటీవల అకాల వర్షాలకు రైతులు వేసిన పంటపొలాలు పత్తి, మొక్కజొన్న, మిర్చితోటలు పూర్తిగా నెలమట్టం అవడంతో రైతులు తీవ్ర నష్టాల్లో కూరకపోయారని నష్టం నుండి బటయపడక ముందే బ్యాంకు వారు లోన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. కనీసం క్రాప్‌లోన్ అయినా ఇస్తే వారు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పుకు వడ్డీ అయినా కట్టుకోవచ్చని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతామంది ఖాతాదారులు బ్యాంకు లోపలికి వస్తే మీరు ఎందుకు వచ్చారు అని బయటకు వెళ్లండని నిర్లక్ష్యంగా సమాదానాలు చెబుతూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. బ్యాంక్ మేనేజర్ వద్దకు సమస్యలపై అడగడానికి వెళితే కనీసం కూర్చొమని అనకుండా వారికి మర్యాద ఇవ్వకుండా వారిని అలాగే నిలబెట్టి సమాదానం చెప్పకుండా వారిపని వారే చేసుకుంటూ ఆలస్యంగా మిన పని ఎంటి చెప్పండని నిర్లక్ష్య దోరణితో ఖాతాదారులతో అసబ్యకరంగా మాట్లాడడంతో ఖాతాదారులు మనోవేదనకు గురవుతున్నారు. అయితే ఖాతాదారులు ఉంటేనే కదా బ్యాంకు ఉద్యోగులు ఉండేది అలాంటప్పుడు ఖాతాదారులకు కనీస మర్యాద ఇవ్వాలి కదా అని ఖాతాదారులు అంటున్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం క్రాప్ లోన్ తీసుకుంటే తన ఖాతాబుక్‌తో పాటు ఆధార్‌కార్డు, తనకు ఉండబడిన 1బి, పహాణి, ధరణి పట్టాపాస్‌బుక్ జీరాక్స్‌తో లోను ఇవ్వాల్సింది పోయి ప్రభుత్వ జీవోను ఉల్లంఘించి రైతుల వద్ద నుండి ధరణి ఒరిజినల్ పాస్‌బుక్ పెట్టుకొని వారిని కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆనాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు బ్యాంకులో మీకు ఉండబడిన క్రాప్‌లోన్ కట్టకూడదని వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులందరికి రుణమాఫి చేస్తానని చెప్పడంతో కొంతమంది రైతులు రెన్యూవల్ చేసుకోకుండా ఉండడంతో వారికి ఖాతాలను హోల్డ్‌లో పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎలంటి లావాదేవిలు జరుగకుండా ఖాతాలను ఆపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే అంతా మా ఇష్టం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొ అని నిర్లక్ష్యపు సమాదానాలు చెబుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఇలాంటి బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణ రాష్ట్రాభివృద్ధి

### అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం

### త్వరలో రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

### రూ. 140 కోట్లతో ములుగు జిల్లాలో రోడ్ల అభివృద్ధి

### పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ( సీతక్క )

**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

కాంగ్రేస్ ప్రభుత్వం తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ రోడ్ నుండి బంజేరుపల్లి వరకు రూ. 80 లక్షల నిధులతో బి.టి రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో చేయలేని పనులు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. పంచాయతీ రాజ్, ఐటిడీఏ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా దాదాపు 140 కోట్ల రూపాయలతో రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 30 సంవత్సరాల గ్రామీణ ప్రాంతాల ప్రజల కల నెరవేరబోతుందని వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేశామని ఆమె పేర్కొన్నారు. 33 కోట్ల రూపాయలతో జంగాలపల్లి నుండి అంకన్న గూడెం వరకు బీటీ డబుల్ రోడ్డు, రామప్ప పాలంపేట రోడ్డు, మేడారం రోడ్ల పనులు ప్రారంభిస్తామని, ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా రోడ్ల ఏర్పాటు ముఖ్యమని తెలిపారు. జాతీయ రహదారులకు పర్యాటక ప్రాంత రోడ్లను అనుసంధానం చేయాలనే ఉద్ధేశ్యంతో రోడ్లు వేస్తున్నామని, ఫ్యామిలీ మెంబర్ కార్డు సర్వే జరిపి అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ములుగు నియోజకవర్గానికి గతంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో 5 వేల ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో ములుగు జిల్లా ను మరింత అభివృద్ధి పరుస్తానని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా బీటీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రి సీతక్కకు కలెక్టర్ దివాకర టిఎస్ పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు నూనేటి ఐలయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంత్రి సీతక్క స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# ఉపాధ్యాయ పెండింగ్ బిల్లుల సమస్యకు త్వరలోనే పరిష్కారం

### ఉపాధ్యాయులకు 20000పైగా ప్రమోషన్స్ ఇప్పించిన సంఘం

### పిఆర్‌టియు కృషివల్లే పిఎస్‌హెచ్‌ఎంల సిపిఎస్ రద్దు

### మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఉపాధ్యాయులకు సంబంధించి అనేక సమస్యలను పిఆర్టియు పోరాటాల ద్వారా సాధించిందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. ఆ సంఘం జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశంలో గురువారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. పిఆర్‌టియు ఖమ్మం జిల్లా శాఖ ఆద్వర్యంలో ఖమ్మం నూతన భవన ఆవరణలో జిల్లా శాఖ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశాన్ని గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని 22 మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండలాల జిల్లా, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముందుగా జిల్ల ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు,సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పిఆర్‌టియు మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్‌మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం, రీగ్రూపింగ్ స్కేల్స్, 010పద్దు ద్వారా జీతాలు, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ లీవ్ తదితర సౌకర్యాలు, రాయితీలు ఇప్పించిన ఘన చరిత్ర కలిగిన సంఘం పిఆర్‌టియు అన్నారు. ఈసంవత్సరం పండిట్ పిఇటి ఇతర స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు 20వేలకు పైగా సాధించామని పేర్కొన్నారు. త్వరలోనే ఎస్‌జిటి ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్స్, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులన్నీ త్వరగా క్లీయర్ చేయించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడతామని సిపిఎస్ రద్దుకు పోరాడతామని పేర్కొన్నారు. కెజిబివి ఉపాద్యాయులు, గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి హరిప్రసాద్, మాసపత్రిక ఎడిటర్ చిత్తలూరి ప్రసాదరావు, వైరా మాజీ జెడ్పిటిసి, పిఆర్‌టియు మాజీ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు నంబూరి కనకదుర్గ, రాష్ట్రజిల్లా, మండల, కార్యవర్గసభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్‌ప్రాజెక్టు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

### ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ సర్వేపూర్తి చేయాలి

### ఫ్యామిలీ డిజిటల్ సర్వేపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఖమ్మంఅసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఖమ్మంనగరంలో 54వ డివిజన్ రఘునాథపాలెం మండలం లోని జిపిరాములు తండాలో సర్వే పకడ్బందీగా నిర్వ హించాలని, దీనికోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి10 ప్రాంతాల్లో సర్వే ప్రారంభించామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 1 పట్టణ ప్రాంత, 1 గ్రామీణప్రాంతం ఎంపిక చేసుకున్నామని పాలేరు నియోజకవర్గం పరిధిలో మాత్రమే 2 గ్రామీణ ప్రాంతాల్లో సర్వే జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ కుటుంబాల వివరాలు సేకరించాలన్నారు. ఈ వివరాల ద్వారా ప్రత్యేక ఐడితో కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్‌కార్డు అందించనున్నట్లు ఒక కుటుంబానికి ఒక ఐడితో పాటు, ప్రతి కుటుంబ సభ్యునికి ఒక ఐడి కేటాయింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు అర్హులైన లబ్దిదారులకు సరైన సమయంలో అందించేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో ముందస్తుగా ఆఫ్లైన్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామని, వీటిని ప్రతిరోజు కంప్యూటర్‌లో భద్రపరిచి హైదరాబాద్‌కు ఏరోజుకారోజు వివరాలు అందజేస్తామన్నారు. రేషన్‌కార్డుల జారికి, ఫ్యామిలీ డిజిటల్ సర్వకు సంబంధం లేదని, ప్రతి కుటుంబాన్ని సర్వే చేస్తామన్నారు. ఈ సమీక్షలో ఖమ్మం అర్బన్, రఘునాధపాలెం తహశీల్దార్లు, సిహెచ్‌స్వామి, లూథర్ విల్సన్, ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ సంపత్ కుమార్, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహారి నిర్మాణం ఏర్పాటు చేయండి

*గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:*



మండల కేంద్ర్లంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహారి నిర్మాణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చాంప్ల, అద్యాపకులు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాంనాయక్‌ను కోరారు. గురువారం గ్వర్‌బాయ్ మాట్రో వ్యవస్థాప అద్యక్షులు జర్పుల లచ్చిరాం ఆద్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, అద్యాపకుల ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభమై 24సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు కళాశాలకు చుట్టు ప్రహారి నిర్మాణం తదన్నారు. దింతో కళాశాల ఆవరణంలో పశువులు, పందులు సంచరిస్తుంటంతో పెంచుకుంటున్న మొక్కలు జీవించడం లేవని, చదువులకు, ఆటలకు ఆటంకంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం సేవించుట, మలమూత్రాల విసర్జన చేస్తుండటంతో విద్యార్థులకు అనువుగా లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సరిపడ ఫర్నిచర్ లేదని, కళాశాల, విద్యార్థులపై కనికరం చూపి ప్రహారి నిర్మాణం, ఫర్నిచర్ ఏర్పాటుకు కృషి చేస్తారని వారు విజ్ఞప్తి చేశారు. వినతి కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చాంప్లానాయక్, అద్యాపకులు, తదితరులున్నారు.

## తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చలనచిత్ర నిర్మాణం

*గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:*

భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, తెలంగాణ స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ, సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పోరాట చరిత్రను సినిమా మలచి నిర్మించబోతున్నట్లు చిత్ర దర్శకులు యం. సేనాపతి అన్నారు. గురువారం స్థానికంగా విశ్వసమాజ వ్యవస్థాపకులు జంపాల విశ్వ అద్యక్షతన ఏర్పాటు చేసిన చిత్రపరిచ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ స్వేచ్ఛా స్వాతంత్ర్యం, భూమిభుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం దొడ్డి కొమరయ్య చేసిన పోరాటంలో ప్రాణాలు పణ్ణంగా పెట్టారని తెలిపారు. దీంతో 3000 గ్రామాలకు విముక్తి కలిగిందని, 10లక్షల ఎకరాల భూములు పేదప్రజలకు పంచడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో వెట్టిచాకిరి నిర్మూలన, మతసామరస్యాన్ని నెలకొల్పిన మహవీరుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను సినిమాగా మలిచి రూపొందించడానికి బహుజనులందరు పూర్తి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం చిత్రనిర్మాణ గార్లమండల కమిటి అద్యక్షులుగా పానుగంటి రాధాకృష్ణ, కార్యదర్శిగా గిన్నారపు మురళితారకరామారావు,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మండలానికి చెందిన వెనిగళ్ళ వెంకటేశ్వర్లు 10వేల రూపాయలు పెట్టిబడితో సహాయ నిర్మాతగా చేరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, జంపాల వెంకన్న, పానుగంటి రాధాకృష్ణ, ఏటిఎఫ్ రాష్ట్ర నాయకులు మోకాళ్ళ రామచంద్రు, బహుజన సాహిత్యవేధిక జిల్లా అద్యక్షులు వజ్రం నాగేశ్వరావు, యుటిఎఫ్ మండల బాధ్యులు మాచర్ల సుందర్‌కుమార్, ఉపాద్యాయులు కత్తిబాలరాజు, గాయకులు సంగు నాగరాజు, కళాకారుడు ఎట్టిరాందొర, జూనియర్‌ఆర్టిస్ట్ రవీందర్, అంకెపాక కిరణ్, బాదం రాజేష్, ఇమ్మడి వెంకన్న, ఖమ్మంజిల్లా దొడ్డి కొమరయ్య నిర్మాణ కమిటి చైర్మన్ అబ్దుల్ రహీం, బాబా, మహబూబాబాద్ జిల్లా చైర్మన్ గుగులోత్ సక్రు, ఖమ్మంజిల్లా కోకన్వీనర్ జయ, ఖమ్మంజిల్లా కార్యవర్గ సభ్యులు సోమరాజు, బాలరాజు, రాము, తదితరులున్నారు.



## రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించాలి

*నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మనిఫెస్టోలో పొందుపర్చినట్లుగా రేషన్ డీలర్లకు గౌరవ వేతనం 5వేలు చెల్లించి 300 కమీషన్ పెంచాలని కోరుతూ వరంగల్ జిల్లా అధ్యక్షులు దారావత్ మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలుపర్చడానికి కట్టుబడి పనిచేస్తుందని, డీలర్లకు ఇచ్చిన మాట ప్రకారం గౌరవ వేతనం అందించే దిశగా సంబంధిత వాఖ మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకరిస్తానని చెప్పి వెంటనే తన వంతు సహకరిస్తానని చెప్పి, వెంటనే తన లెటర్ హెడ్‌పై డీలర్ల అభ్యర్ధనను సీఎంవోకి సంబంధిత మంత్రి వర్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్యాలయానికి లేఖ పంపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపురం మండల అధ్యక్షులు రవీందర్, మాజీ అద్యక్షులు రాంనారాయణ, మోహన్‌రెడ్డి, సాహెబ్‌హుస్సేన్, నల్లబెల్లి చంద్రాచారి, నర్సంపేట రేషన్ డీలర్లు, చంద్రు, సుధాకర్, శ్రీనుబాబు, కిషన్, సంపత్, పంజాల వెంకట్‌గౌడ్, శ్రీను, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ బోమ్మ సెంటర్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

*దమ్మపేట,ఏజెన్సీ, అక్టోబర్,3,ప్రభాతవార్త*



;మండల కేంద్రంలోని గాంధీబోమ్మ సెంటర్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను గురువారం ఘనంగా ప్రారంభించారు .దశర ఉత్సవాలలో భాగంగా గురువారం మంగళ వాయిద్యాలు, మంగళతోరణలు వేద పండితుల మంత్రోఛ్ఛారణతో అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్ఠించారు. అనంతరం అమ్మవారికి కుంకుమ పూజా, అభిషేక కార్యక్రమాలను నిర్వహిచారు.గురువారం 3 తేది నుంచి ప్రారంభించిన ఉత్సవాలు శనివారం 12 తేది వరకు నిర్వహించనున్నారు.ఈ నవరాత్రుల్లో అమ్మవారు తోమ్మిది రోజులపాటు వివిధ అవతారాల్లో దర్శనమిస్తు ఉంటారు.మొదటి రోజు శ్రీబాలత్రిపురసుందరి,రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి,మూడవ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి,నాలుగోవ రోజు శ్రీ అలీతా త్రిపురసుంరిదేవి,ఐదవ రోజు శ్రీ మహాచండి దేవి,అరవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి,ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి,ఏనిమిదవ రోజు శ్రీ దుర్గాదేవి,తోమ్మివ రోజు శ్రీ మహిషాసురమర్ధినిదేవి,చివరి రోజు శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ప్రతి రోజు ఉదయం,సాయంత్రం నిర్వహిచే పూజా కార్యక్రమలో భక్తులు పాల్గోనవలసిందిగా కమిటి సభ్యులు కోరారు.పూజ అనంతరం వివిధ కళకారులతో భక్తిరస కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతందని భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గోనవలిసిందిగా కమిటి సభ్యులు తెలిపారు.

## కొడిశలగూడెంలో సిపిఎం శాఖా మహాసభ

*దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కొడిశలగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ శాఖా గ్రామ సభ నిర్వహించారు. కూరం సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో జెండా ఆవిష్కరణ చేసి కామ్రేడ్ సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏచూరి ఆశయ సాధనకు మనమందరం కృషిచేయాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కి పాలన సాగిస్తుందని వెంటనే హామీలు అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వ మెడలు వంచైనా హామీలు అమలుచేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, పెనుబల్లి నానారావు, కోరం నాగబాబు, లెనిన్, సీతమ్మ, వెంకటమ్మ, బాలరాజు, వెంకటేశ్వరావు, ముత్యాలరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

*టేకుమట్ల, అక్టోబర్ 03, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ద్వారకపేట గ్రామంలో తిప్పిరెడ్డి భూమిరెడ్డి (48) అనే వ్యక్తి బావిలో పడి చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పిరెడ్డి భూమి రెడ్డి తమ వ్యవసాయ భూమి వద్ద బావిలో ఉన్న కరెంటు మోటార్ను సరి చేస్తున్న క్రమంలో కాలుజారి బావిలో పడిపోయాడని గ్రామస్తులు తెలిపారు. అటుగా వచ్చిన గ్రామస్తులు చూసి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా బావి వద్దకు వెళ్లి చూడగా చనిపోయి ఉన్నాడని, మృతిడి భార్య దేవకి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టు మార్టం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహాత్య : ఎస్సై రమేష్ బాబు

*నెల్లికుదురు,ఆక్టోబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని నైనాల గ్రామంలో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహాత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది.స్ధానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని నైనాల గ్రామానికి చెందిన ఏర్పుల వెంకటమల్లు (38) వృతి లారీ డ్రైవర్,లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న క్రమంలో 4నెలల క్రితం ఎడమచేతిపై రాళ్ళుపడగా చేతికి గాయమై చేయి కట్ ఐయింది.అప్పటినుండి ఎటు వెల్లకుండా ఇంట్లోనే ఉంటున్న క్రమంలో తాను ఇక ఏమి పనిచేయలేనని మనస్ధాపంనకు గురై గురువారం మధ్యాహ్నం ఊరి వెంబడి ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహాత్య చేసుకుని చనిపోయాడని మృతుని బార్య ఏర్పుల సరిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి మహిళా రైతు మృతి

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



విద్యుత్ తీగలు తగి మహిళ మృతి చెందిన ఘటన కమలపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కమలాపూర్ గ్రామానికి చెందిన గంట సూక్కక్క(38) మహిళ రైతు తనకున్న రెండు ఎకరాల పత్తి చేనులోకి గురువారం పనికి వెళ్లింది. క్రమంలో పత్తి చేనుకు రక్షణగా గతంలో చుట్టూ విద్యుత్ తీగలతో పాటు సోలార్తీగలను కూడా ఏర్పాటు చేసుకున్నారు. పనిలో నిమగ్నమైన క్రమంలో పత్తి చేనులోకి కోతుల గుంపు రావడంతో సోలార్ తీగలకు బదులుగా విద్యుత్ తీగలైన్‌ను విద్యుత్ తీగలకు బదులుగా విద్యుతన తీగలైన్‌ను పనిలో నిమగ్నమైన ఆమె పనిచేస్తూనే ప్రమాదవశాత్తు అతిధిగలకు తాకింది. దీంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడే మృత్యువాతపడింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి ప్రయత్నం చేసిన అప్పటికే మృతి చెందింది. మృతురాలికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులకు తెలిపారు.

## వెంకటేశ్వర్లు మృతి తీరని లోటు

*కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కొమ్ము వెంకటేశ్వర్లు మృతి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి పు చ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి, సీనియర్ నాయకులు బండి శ్రీను, కేశగాని తిరపతయ్యలు పేర్కొన్నారు.గురువారం అకాల మృతి చెందిన కొమ్ము వెంకటేశ్వర్లు మృతదేహంకు నివాళులర్పించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేశ్వర్లు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అమిరిబోయిన తిరపయ్య, మెయిద్దీన్, నాగయ్య పాల్గొన్నారు.

# వారంలో రెండు రోజులు డ్రైడే పాటించాలి

-సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ యం.మౌనిక

-బూడిదిపల్లిలో వైద్య ఆరోగ్య శిబిరం



కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రతి వారంలో రెండు రోజులు మంగళ, శుక్రవారాల్లో డ్రైడేలు పాటించాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బూడిదిపల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు రావని, ఇంటి చుట్టురా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని అన్నారు. ఇంటి చుట్టూ ఉన్న మురికిగుంటలను పూడ్చి వేయాలని, ఇంటి చుట్టూ ఉన్న మురికి గుంటలను పూడ్చి వేయాలని, ఇంటి చుట్టూ మన పరిసర ప్రాంతాలలో నీటి గుంటలలో మురికినీరు నిలు ఉన్నట్లయితే అందులో దోమలు పుట్టి పెరుగడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, కలర లాంటి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. జ్వరం అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలు గానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. కావున ఇట్టి సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, హెల్త్ సూపర్‌వైజర్ సరళ, ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం రజిని, ఆశావర్కర్ కవిత, పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

-భూపాలపల్లి ప్రముఖ వైద్యులు ప్రధాన్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త



యోగా సాధనతో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ప్రముఖ వైద్యులు ప్రధాన్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లాకేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శ్రీ పరవార్ యోగ గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యంలో 14సంవత్సరాలలోపు బాలబాలికలకు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యతపై జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన చాలా ముఖ్యమైనదిగా పరిగణంలోకి తీసుకోవాలన్నారు. యోగా శారీరక దృఢత్వాన్ని అందిస్తుందన్నారు. ఇది మీమనస్సు మరియు శరీరానికి ప్రశాంతత మరియు శాంతిని కలిగిస్తుందన్నారు. ఆందోళన, నిరాశ, నొప్పి వంటి రుగ్మతలకు సహాయపడుతుందన్నారు. తమ లక్ష్యాలను చేరుకోవాలంటే బాల్యం నుండే యోగ అలవాటు చేసుకోవాలని బాల బాలికలకు సూచించారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు, రాగి జావాతో పాటు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకృష్ణ, సామంతుల శ్యాం, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, శేఖర్, మండల రాంబాబు, రాము, దిలీప్ రెడ్డితో పాటు బాల సాధకులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామాలయం వ్యాపారసముదాయంపై నియంత్రణ ఉండాలి

- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు సామాజిక కార్యకర్త వినతి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 3 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీకోదండ రామాలయం వ్యాపార సముదాయాలపై కంపెనీ నియంత్రణ ఉండాలని కోరుతూ మణుగూరుకు చెందిన సమాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియాలో కోదండరామాలయం, అయ్యప్పస్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయని, ఆలయాల నిర్వహణకు తోడ్పాటునందించేందుకు సింగరేణి యాజమాన్యం ఆలయాల సమీపంలో వ్యాపారసముదాయాలు నిర్మించి అద్దెకు ఇచ్చారని, కొందారు షాపులకు వెనుక, ముందు షెడ్లు నిర్మించి అధికరేట్లకు అద్దెకు ఇస్తున్నారని, తద్వారా ఆలయాల ఆదాయానికి గండి పడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## ప్రతిఒక్కరు పార్టీ బలోపేతం కోసం శ్రమించాలి

- అన్నిగ్రామాల్లో శాఖాసమావేశాలు నిర్వహించాలి

- ప్రజాసంఘాల నిర్మాణాలు చేపట్టాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 3 :

ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి శ్రమించాలని, పార్టీపుట్టి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అన్ని గ్రామాల్లో శాఖా సమావేశాలు విజయవం తంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 26నాటికి పార్టీ పుట్టి వందసంవత్సరాలు అవుతుందని, ఈ సందర్భంగా ప్రజాసంఘాల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, ఆర్.లక్ష్మినారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, వీరయ్య, సీతారాములు, జీవీ, కామిశెట్టి రామారావు, ఎడారి రమేష్, తోట రమేష్, రాజబాబు, రాములు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, కనితి సత్యనారాయణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం పర్యటన

రోడ్లకు శంకుస్థాపన

పినపాక, అక్టోబర్ 03, ప్రభాతవార్త



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. రూ.60లక్షలతో నిర్మించిన బొమ్మరాజుపల్లి, పెంటన్నగూడెం, భూపాలపట్నం, చింతల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, సీతారామపురం గ్రామాల్లో సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఏడూళ్ల బయ్యారం బిసి రాయగూడెం మధ్య రహదారి నిమిత్తం మంజూరైన రూ.2.20 కోట్ల బిటి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని, పల్లె ప్రగతే దేశప్రగతని ఆయన అన్నారు మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆడపడుచులకు దసరా కానుకలు అందజేశారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందని, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతాయని అన్నారు. ఆడ పడుచులకు, యువతకు, రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి సమస్య వచ్చినా తనను స్వయంగా సంప్రదించాలన్నారు. ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో లక్షా 20వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. గొట్టెల గ్రామానికి చెందిన కొమరం యశోద దశదిన కర్మకు హజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్య కారణంతో బాధపడుతున్న పొట్లపల్లి గ్రామానికి చెందిన బడే కృష్ణను, తోలెం రాజేశ్వరిలను కలుసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో నీటి సరఫరా సహాయకుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఆర్ఐ బాలకృష్ణ, ఇంజనీర్ అధికారులు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం, మాజీ ప్రజాప్రతినిధులు తోలెం కళ్యాణి, ఈసం భవతి, కొరసా కృష్ణం రాజు, హరీష్, నిట్టా వెంకటేశ్వర్లు, కస్తూరి లింగయ్య, సీనియర్ నాయకుల ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొర్స ఆనంద్, తోలెం ఆర్జున్, మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మహిళా కార్యకర్తలు మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## క్రాంతికుమార్ ట్రేడర్స్‌ను పరిశీలించిన అధికారులు

-అమ్మకాలను 15రోజుల వరకు నిలిపివేత..!

కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మహాముత్తారం మండలం యామన్‌పల్లి గ్రామానికి చెందిన రత్న రామచంద్రం పత్తి చేనును గురువారం మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ గుర్తించినట్లు తెలిపారు. మహాముత్తారం మండలంలో వ్యవసాయాధికారి పూర్ణిమా, కాటారం వ్యవసాయ విస్తరణాధికారులు స్థానిక రైతులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఆధారంగా కాటారం మండలకేంద్రంలోని క్రాంతికుమార్ ట్రేడర్‌లో ఏడిఏ తనికీలు చేపట్టినట్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు తనిఖీలు చేపట్టిన పిమ్మట రూ.1లక్ష40రెండువేల విలువ గల సరియగు పత్రాలు లేనటువంటి పురుగుమందుల అమ్మకాలను 15రోజుల వరకు నిలిపివేయడం జరిగింది. దీంతో పాటుగా ఇట్టి షాపుకి అనుబంధంగా ఉన్న గోదామును స్థానిక ఎస్సై మ్యాక అభినవ్, మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సరియగు పత్రాలు లేనటువంటి పురుగు మందుల అమ్మకాలను 15రోజుల వరకు నిలిపివేయడం జరిగింది. దీంతో పాటుగా షాపుకి అనుబంధంగా ఉన్న గోధామును ఎస్సై అభినవ్, ఏడిఏ శ్రీపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తనిఖీలలో ఏఓ పూర్ణిమ, ఏఈఓలు రాజన్న, సరిత, శివకుమార్, ప్రవళిక పాల్గొన్నారు.



# జ్ఞాన సంపద సమాజానికి పరిపూర్ణతను కలిగిస్తుంది

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

సమాజంలో జ్ఞాన సంపద అనేది సమాజానికి పరిపూర్ణతను కలిగిస్తుందని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తమ బావికరణను వ్యక్త పరిచారు. సంగెం మండల పరిదిలోని తీగరాజుపల్లి గ్రామంలో గ్రామ దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నూతన గ్రంధాలయాన్ని బుదవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా.రియాజ్‌తో కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముందు మహిళలు బతుకమ్మలు, బోనాలతో, కోలాటాలతో, నృత్యాలు చేస్తూ వారికి ఘన స్వాగతం పలికారు. గ్రంధాలయ ప్రారంభ అనంతరం స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు స్వయానా గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం గర్వించదగ్గదైనదని ఇందుకు దాతలు ముందుకు రావడం వారికి ధన్యవాదాలు తెలిపారు. కృసితో నాస్తి దుర్భిక్షం అన్నారు. పెద్దలు ఏదైనా పట్టుదలతో సాధిస్తే అది విజయం చేకూరుస్తుందని పట్టుదల అనేది జ్ఞానంతో ముడిపడి ఉన్నదని జ్ఞానం కలుగాలంటే అందుకు చదువు అవసరమని అందుకు చదువు ముఖ్యమైన సంపద అంటూ ఏ ఇంటిలోనైతే జ్ఞాన సంపద ఉండదో ఆ కుటుంబం అజ్ఞానవంశంగా మిగిలిపోతుందని అలాంటి వారు సమాజంపై అవగాహన కోల్పోయే అవకాశాలు మెండుగా ఉంటాయని అభిప్రాయ పడ్డారు. పాఠశాలల్లో, కళాశాలల్లో భోదన నేర్చుకోవడమే కాక ప్రత్యేకంగా గ్రంధాలయాల్లో కూర్చొని పటనం చేసినట్లయితే ఆ విద్యార్థుల యొక్క భవిష్యత్ నిర్మాణానికి పునాదులు వేస్తాయని దీంతో వారికి జ్ఞాన సంపద పెరుగుతుందని అన్నారు. జ్ఞాన సంపదన అనేది తమ జీవితాన్ని ఒక మహోన్నతమైన లక్ష్యానికి చేరవేస్తుందని గ్రంధాలయాల్లో ఎన్నో పరివాదాలైనటువంటి పుస్తకాలు ఉంటాయని కనీసం రోజుకు ఉదయం రెండు గంటలు సాయంత్రం 2గంటలు పటనం చేసినట్లయితే మేధో సంపద కలిగి మన మనస్సు పరిపూర్ణత చెంది మనలో ఉండబడే ఇంద్రీయాలు నిగ్రహించబడి సంస్కార వంతులై సమస్త చెడు సాంగాత్యం నుండి



విముక్తులవుతారని చదువు అనేది ఎంత గొప్ప సంపదో ఎమ్మెల్యే తన మనస్సులోని భావీకరణ స్పదాలను ఉద్బోదించారు. అందుకే ప్రతి గ్రామంలో ప్రజా గ్రంధాలు ఏర్పాటు చేసుకోవాలని వాటికి అవసరమైన నిధులు మంజూరి చేయిస్తానని ఆయన హామి ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంధాలయాల ఏర్పాటుకు ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేయాలని ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రంధాలయ గదులకు నిధులు కేటాయించడానికి కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగులకు విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని ఆయన అన్నారు. పది సంవత్సరాల పాటు దొర కుటుంబ పాలనలో రాష్ట్రంలో గ్రంథాలయాలు కుంటుపడిపోయాయని వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రంధాలయ అభివృద్ధికి నిధులు సమకూరుస్తుందని తెలిపారు. దారిద్ర రేఖకు దిగువ ఉన్న వారిని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్ధిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆర్ధిక క్రమశిక్షణతో ప్రణాళిక బద్దంగా ముందుకు పోతున్నామని తెలిపారు. రుణమాఫీ కాని అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి తప్పక రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు పదవి కోల్పోయి వారికి మింగుడు పడలేక డోలయాలంలో పడిపోయి పిచ్చిపిచ్చిగా ప్రజా ప్రభుత్వ పాలనపై సొల్లు వాగుడు వాగుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇది కుటుంబ పాలన కాదని ఇది పేదల ప్రజా ప్రభుత్వ పాలన అని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ తీగరాజుపల్లి గ్రంధాలయ అభివృద్ధి తమ వంతు సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని ఇంకా అవసరమైతే పుస్తకాలను సమకూరుస్తానని తీగరాజుపల్లి గ్రామ ప్రజలు, దాతలు విరాళంగా ఇవ్వడం చాలా ఆనందదాయకంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రంధాలయాలను ఏర్పాటు చేసుకోవాలని అందుకు అవసరమైన నిధులను మంజూరి చేయిస్తానని అన్నారు. గ్రంధాలయాలను గ్రామ ప్రజలే కాకుండా యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నప్పుడే అవి ఉపయోగకరంలోకి వస్తాయని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఎస్టీ కార్పొరేషన్ నుండి విడుదలైన చెక్కులను ఎమ్మెల్యే ఐదుగురి లబ్ధిదారులకు అందజేశారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి హెల్త్ ఇన్సురెన్స్ సర్టిఫికెట్స్ యూనిఫామ్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మమత, మాజీ జడ్పిటిసి గుగులోతు వీరమ్మ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కరుజుగుత్త రమ, మాజీ సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, మాజీ ఎంపిటిసి రంగరాజు నర్సింహస్వామి, సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొల్లేటి మాధవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్, సోమిడి అంజన్‌రావు, కరుజుగుత్త గోపాల్‌రావు, జనగాం రమేష్, విలాసాగరం వెంకటేశ్వర్లు, కందకట్ల నరహరి, తీగరాజుపల్లి గ్రామ పార్టీ అద్యక్షులు కందికొండ వెంకన్న, రంగరాజు అశోక్, సోలగూడి ప్రవీణ్, గుండ అభిలాష్, ఇటుకాల సుమన్, ఇటుకాల రాములు, ఇటుకాల రాజేందర్, ఎండి పాష తదితర నాయకులు పాల్గొన్నారు.






## పిడుగుపాటుతో మృతిచెందిన కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



ఆత్మకూరు మండలం చౌట్లపల్లి గ్రామంలో సాయంత్రం ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పిడుగుపడి ఇద్దరు మహిళా రైతులు చేరు దగ్గర నుండి ఇంటికి వస్తున్న సమయంలో పిడుగుపాటు పడి మరణించడం జరిగింది. ఇటికాల నిర్మల భర్త రాజేందర్ ముగ్గురు కూతుళ్లు సోలంకి రమ భర్త మహేందర్, ఇద్దరు కుమారులు, వీరిద్దరు చేను వద్ద నుండి ఇంటికి వస్తున్న సమయంలో పెద్ద ఎత్తున ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పిడుగుపాటు పడి మరణించారు. వీరి మరణం వీరి కుటుంబానికి తీరని లోటు ప్రభుత్వం 10లక్షల రూపాయల నగదు చెల్లిస్తూ మీరు కుటుంబంలో ఒక్కొక్కరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వరికల కిషన్‌రావు, ఆరే యువసేన వరంగల్ జిల్లా అధ్యక్షులు కుసుంబ రఘుపతి, తదితరులు అంత్యక్రియలో పాల్గొని ఈ కుటుంబాలను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించకపోవడం ఇలాంటి సంఘటనలు జరిగిన సందర్భంలో రైతు బీమా అందకపోవడం జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం రైతు కుటుంబాన్ని యూనిట్ల వారిగ తీసుకొని రైతు భీమాను వర్తించే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అదర్‌సారి రాజ్‌కుమార్, సోలంకి రవి, మారె రాజు, మోరె రాజేశ్వరరావు, మురిగిద్ద రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూఎఫ్‌టియు 79వ ఆవిర్భావ దినోత్సవం

**-సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

ప్రభాతవార్త- బాలసముద్రం:

ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య(డబ్యూన్యఎఫ్‌టియు) 79 ఆవిర్భావ దినోత్సవం సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించారు. ఈ సంరద్భంగా అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యత వర్ధిల్లాలి యుద్ధం వద్దు శాంతి వర్ధిల్లాలి సామ్రాజ్యవాదం నశించాలన్నారు. కార్మిలకు గౌరవప్రదమైన వేతనాన్ని ఇవ్వాలి డబ్ల్యూఎఫ్‌టియు జిందాబాద్ సిఐటియు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక సంఘాల సమైక్య డబ్ల్యూఎఫ్‌టియు అక్బోర్ మూడో తేదిన ఆవిర్భవించి నేటికి 79 సంంవత్సరాలు పూర్తవుతుందని, ఈ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన తెలియజేశారు. డబ్ల్యూఎఫ్‌టియు సామ్రాజ్యవాదాఇకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యత కోసం ప్రపంచ కార్మికులను ఐక్యం చేస్తూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు ఆఫీస్ బేరర్స్, పుల్లా అశోక్, బొల్లారం సంపత్, జిల్లా కమిటీ సభ్యులు ఆలకుంట్ల యాకయ్య, నవనీత, యశాబాబు. ఏ.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# పొలిటికల్ వీసీలు వద్దు.. అకాడమిక్ వీసీలు కావాలి

**ఆకుట్ జనరల్‌సెక్రటరీ**

**డా.మామిడాల ఇస్తారి**

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3

ప్రభాతవార్త :

రాజకీయ ప్రలోభాలకు లొంగని మంచి అకాడమిక్ అనుభవం కలిగిన వారిని కేయూ వీసీగా నియమించాలని కేయూ సెర్చి కమిటీ సభ్యులైన జెఎన్‌టీయు ప్రొ.ఆవుల దామోదరం (కేయూ ఈసీ నామినీ) జమ్ము సెంట్రల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.సంజీవ్‌జైన్ (యుజీసీ నామిని) లకు అసోసియేషన్ ఆఫ్ కేయూ టీచర్స్ (అకుట్) జనరల్ సెక్రటరీ డా.మామిడాల ఇస్తారి ఈ మెయిల్ ద్వారా కోరారు. ఈసందర్భంగా డా.మామిడాల ఇస్తారి మాట్లాడుతూ కేయూలో గతంలో వర్సిటీ పాలన పూర్తిగా అక్రమాలు అవినీతితో జరిగిందని, వ్యక్తిగత కక్షలతో టీచర్లపై నాన్‌టీచింగ్ ఉద్యోగులపై విద్యార్థులపై మహిళా టీచర్లు, ఉద్యోగులపై నిరంకుశ వైఖరిని ప్రదర్శించారన్నారు. కేయూలో చదువుకునే విద్యార్థులు గ్రామీణ బడుగు బలహీన వర్గాలకుచెందిన వారని వారిని అర్థం చేసుకుని వారికిన్యాయం చసే వారిని వీసీలుగా ఎంపికచేయాలని సెర్చి కమిటీని ఈ మెయిల్ ద్వారా కోరినట్లు తెలిపారు.



**-సమస్యలు అవగాహన చేసుకునే సమర్థ వీసీ కావాలి..:** హాస్టల్ దగ్గరి నుంచి ప్రారంభం చేస్తే అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు కేయూలో అనేక సమస్యలు ఉన్నాయని, ఇప్పటివరకు టీచర్ల సీనియారిటీ లిస్ట్‌కూడా సరైన రీతిలో తయారియలేదని, తరుచూ సీనియారిటీ కొరకు వాగ్వాదాలు చేసుకోవాల్సి వస్తుందని, ఇద్దరు టీచర్ల మధ్య బేధాభిప్రాయాలు వస్తున్నాయని అన్నారు. టీచర్ల పధోన్నతుల ప్రక్రియలో చాలా సమస్యలు ఉన్నాయని, గతంలో కొందరు ప్రొఫెసర్లు రిటైర్ అయ్యేంత వరకు చూసి వారు రిటైర్ అయిన తరువాత కేయూ అధికారులు ఇంటర్వ్యూలు జరిపి ఆరి ప్రమోషన్లు వారే పొందారని ఇలాంటి కక్షపూరిత చర్యలకు పాల్పడకుండా పాలనను కొనసాగించే వారిని వీసీగా ఎంపిక చేయాలని కోరారు.

**- అకాడమిక్ అనుభవమే ముఖ్యం..:** రీసెర్చ్ పేపర్‌కు న్యూస్ పేపర్‌కు తేడా తెలువని వారిని వీసీలుగా నియమిస్తే వర్శిటీలో అకాడమిక్ పూర్తిగా దెబ్బతింటుందని, నాణ్యతతో కూడిన పరిశోధనలు జరగవని, మంచి అకాడమిక్ పరిశోధన అనుభవం ఉన్న వారినే వీసీలుగా నియమించాలని, సెర్చి కమిటీ మెంబర్లకు పంపిన లెటర్‌లో కోరారు. ఏ సామాజిక వర్గానికి చెందిన వీసీ అయినా అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని ఎటువంటి బేధాలు లేకుండా అందరికి న్యాయం చేసేట్టు వర్శిటి సమగ్రత కాపాడే వారిని వీసీలుగా ఎన్నుకోవాలని, రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా మంచి బయోడేటా, నాయకత్వ లక్షణాలు గలవారిని ఎంపికచేయాలని కోరారు.

# ములుగు జిల్లా విద్యుత్ శాఖలో సిబ్బంది తక్కువ పనిభారం ఎక్కువ

**ఆర్టిజెన్స్ కొరత 124 మందికి 71 మంది మాత్రమే**
**31 మంది సబ్‌స్టేషన్ వాచ్‌మెన్‌లకు గాను ముగ్గురే**
**ములుగు జిల్లాలో ఒక సెక్షన్‌కు 10 మంది చొప్పున**
**100 మంది జూనియర్ లైన్‌మెన్‌లను నియమించాలి**

**ములుగు, ఆక్టోబర్ 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత కారణంగా ఉన్న సిబ్బంది పనిభారంతో సతమత మవుతున్నారు. ప్రత్యేక జిల్లా ఏర్పడి ఐదేళ్లు కాగా అన్ని శాఖల జిల్లా కార్యాలయాలు, సిబ్బంది నియామకం జరిగింది. ఎంతో కీలకమైన విద్యుత్ శాఖకు సంబంధించిన జిల్లా విద్యుత్ కార్యాలయం (ఎస్ఈ) ఏర్పడక పోవడంతో వినియోగదారులు, విద్యుత్‌శాఖ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ములుగు జిల్లాలో మొత్తం 10 సెక్షన్ ఉన్నాయి. ఒక్కొక్క సెక్షన్‌లో 10 మంది చొప్పున 100 మంది జెఎల్‌ఎంలు ఉండాలి. జిల్లాలో మొత్తం 31 సబ్ స్టేషన్‌లు ఉండగా ఒక్కో సబ్‌స్టేషన్‌కు 4 గురు ఆపరేటర్ల చొప్పున మొత్తం 124 మంది ఉండాల్సి ఉండగా ఉండగా కేవలం 71 మంది ఆర్టిజెన్స్ మాత్రమే ఉండగా 53 మంది ఆపరేటర్లు లోటు ఉంది. ఒక్కో సబ్ స్టేషన్‌కు 1 వాచ్‌మెన్ ఉండాలి, 31 సబ్ స్టేషన్‌లకు కేవలం (3) ముగ్గురే ఉండగా, 28 మంది వాచ్‌మెన్‌ల లోటు ఉంది. ఇంత మంది సిబ్బంది లోటు ఉండగా ఉన్న సిబ్బందిపై నిత్యం పనిఒత్తిడికి గురవుతున్నారు. ఇటీవల జరిగిన ప్రమోషన్స్‌లో జెఎల్‌ఎంలు పదోన్నతి పొందగా జిల్లాలో జూనియర్ లైన్‌మెన్‌లు ఏ ఒక్కరూ లేకుండా పోయారు. ములుగు జిల్లా భూపాలపల్లి జిల్లా నుండి బైఫర్‌కేషన్ జరిగి ఐదేళ్లు కావస్తుంది. అప్పుడు ప్రతి సెక్షన్‌కు ఒక ఫోర్‌మెన్ / సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ ఉండే విధంగా నిర్ణయించారు. దురదృష్టవశాత్తు పస్రా, వాజేడు, వెంకటాపురం, మూడు సెక్షన్‌లకు ఎఫ్‌ఎం, ఎస్‌ఎల్‌ఐ లను నియమించక పోవడంతో ఈ మూడు సెక్షన్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్‌ఈ కార్యాలయ ఏర్పాటు చేసి, సిబ్బంది కొరతను తీర్చాలని ములుగు జిల్లా ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# భారత దేశానికి మోడీ ప్రభుత్వమే దిక్కు

**భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రధాని**
**సభ్యత్వం నమోదులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**
**బిజెపి మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్**

**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** భారత దేశానికి నరేంద్రమోడీ ప్రభుత్వమే దిక్కని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ భారత దేశంలోనే అతిపెద్ద జాతీయ పార్టీ అయిన బిజెపిలో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో కేంద్రం భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం



పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ములుగు నియోజకవర్గంలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పనిచేయాలని సీతారాం నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కారుపోతుల యాదగిరి, సంతోష్, నాయకులు ధరంసింగ్, రెడ్డి శ్రీనివాస్, జినుకల కృష్ణాకర్ రావు, గాదం కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పసర రామాలయంలో దేవీ నవరాత్రి వేడుకలు ప్రారంభం



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

పసర రామాలయం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పసర రామా లయంలో ప్రతిష్టించిన దుర్గామాత మొదటి రోజు గురువారం బాల త్రిపుర సుందరీదేవి అలం కరణలో అలంకరించి పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలు నిర్వ హించ డంతో పాటు ఆలయంలో కొలువుదీరిన దేవతామూర్తులకు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగా చార్యులు, సునీల్, హరీళష్ల ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో పుణ్యాహవచనం నవగ్రహ పూజలను హోమ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులను ఉద్దేశించి ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు మాట్లాడుతూ మొదటి రోజు దుర్గాదేవిని శైలాపుత్రి రూపం లో పూజిస్తామని, శైలి పుత్రిబలం, స్వేచ్ఛ, ఆధ్యాత్మికవృద్ధికి ప్రతీక అని, తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాలలో పూజలు నిర్వహిస్తామన్నారు. అమ్మవారు ఎద్దు మీద కూర్చొని ఎడమ చేతిలో పుష్పం కుడి చేతిలో త్రిశూలాన్ని పట్టుకుంటుందని బ్రహ్మ, శివుడు విష్ణుమూర్తి అన్ని దివ్య శక్తులు శైలాపుత్రికి ఉంటాయని అన్నారు. అదే విధంగా చంద్రదోషం ఉన్నవాళ్లు మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వాళ్లు శైలాపుత్రిని ఆధరించడం వలన దోషాలు తొలగిపోతాయని ఆయన భక్తులతో అన్నారు. నవరాత్రి మొదటిరోజు భక్తులు నైవేద్య సాంప్రదాయ బద్ధంగా పాలు, స్వచ్ఛమైన నెయ్యితో చేసిన తీపి వంటకాలు అమ్మవారికి సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారని అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించడం వలన కుటుంబం మీద దుర్గాదేవి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని డింగిరి రంగాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతిరోజు అమ్మవారి సన్నిధిలో హోమాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రామాలయ కమిటీ దుర్గామాత ప్రతిష్ట కమిటీ, పసర గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, బూర సురేందర్‌గౌడ్, బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్, బూర వేణుగౌడ్, ఏకుల ధనుంజయ, దేపక కృష్ణ, జాడి వెంకట్, పులిగుజ్జు వెంకన్న, యనమద్దినేని శ్రీనివాస్, మడిపల్లి శ్యామ్, డొక్కరన కుమారస్వామి, బచ్చు శ్రీనివాస్, గండు రాంబాబు భక్తులు పాల్గొన్నారు.

**రాంపూర్ పదవ వార్డులో.......**
**-స్వర్ణకుచలాంకృతాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం**

రాంపూర్ శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు గురువారం నాడు స్వర్ణకచలం కృతాదేవి అలంకరణలో అలంకరించి పూజలు చేశారు. ప్రధాన అర్చకులు డింగిరి సునీల్, అజిత్‌లచే రాంపూర్ పదవ వార్డులో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సామ అయిల్‌రెడ్డి రమణమ్మ దంపతులు, యస వీరారెడ్డి దంప తులు, ఇదినూరి వెంకటపాపిరెడ్డి దంపతులు, కాట్రగడ్డ సతీష్‌బాబు, సుదీర్‌బాబు దంపతులు, బైరి మహేందర్‌రెడ్డి దంపతులు, బద్దం జనార్ధన్‌రెడ్డి, పగిళ్ల జనార్ధన్‌రెడ్డి దంపతులు, జక్కు రణదీప్‌గౌడ్, పయ్యావుల సతీష్, నడ కుదిరి వీరిబాబు, వణుకూరి సురేష్, బెల్లి సతీష్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్‌కు అర్షం రాజుకు పితృ వియోగం

**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ గా పనిచేస్తున్న అర్షం రాజు యొక్క తండ్రి అర్షం ఐలయ్య బుధవారం రోజు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పీఆర్టీయు సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగంలు ఆయన స్వగ్రామమైన నీరుకుళ్ల గ్రామానికి చేరుకొని ఐలయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్షం రాజు తండ్రి అర్షం ఐలయ్య మృతి చెందడం బాధాకరమని, ఆయన లోటును కుటుంబ సభ్యులకు తీర్చలేనిదని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని, ఆయన ఆత్మకు శాంతి కలుగాలని కోరుకున్నారు. కాగా మధ్యాహ్నం నీరుకుళ్లలో జరిగిన అంత్యక్రియలకు ములుగు జిల్లాలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హాజరయ్యారు.



# ములుగు వార్త

# నిరుద్యోగ యువతీ యువకులు మోసపోవద్దు

**ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదు. ఎవరు నమ్మవద్దు**
**ములుగు డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య**

**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో స్టాఫ్ నర్సులు, ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంత మంది సెల్ నెంబర్ 9836330846 నుండి అమాయకులకు ఫోన్ చేసి డబ్బులు వసూలుకు పాల్పడుతున్నారని తమకు సమాచారం ఉందని, ఎవరు కూడా నమ్మి మోసపోవద్దని ములుగు డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగులను మోసం చేసేందుకు ఫోన్ చేసి డబ్బులు దండుకునేందుకు ఫోన్ కాల్స్ చేస్తున్న వారి మోసాలకు గురికావద్దని ఆయన సూచించారు. ఒక వేళ ఏదైనా పోస్టుకు ప్రభుత్వం నుండి అనుమతి వస్తే మాత్రమే నిబంధనల మేరకు డిస్ట్రిక్ట్ కలెక్టర్ ఆనుమతితో మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి ఆ పోస్టులను భర్తీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగులు ఒకవేళ మోసానికి గురి అయినట్లయితే వాళ్లు ఆఫీసుకు వచ్చి దరఖాస్తు ఇస్తే అట్టి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని డా. అప్పయ్య తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో బ్రతుకమ్మ వేడుకలు



**వెంకటాపూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే బ్రతుకమ్మ వేడుకలు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో అత్యంత వైభవోపేతంగా జరుపుకున్నారు. మహిళలు, పిల్లా పాపలతో కలిసి ఎంగిలి పూల బ్రతుకమ్మను తీరొక్క పూలతో, రంగు రంగుల పూలతో పేర్చి, కొత్త దుస్తులు ధరించి బొడ్రాయి వద్ద కు చేరుకొని బ్రతుకమ్మను ఆడారు. బ్రతుకమ్మ పాటలు పాడుతూ బ్రతుకమ్మను భక్తితో కొలిచి బొడ్రాయి వద్ద బ్రతుకమ్మను వేసి ప్రసాదం పంపిణీ చేశారు.

# డీఎస్సీ ఫస్ట్ ర్యాంకర్‌ను సన్మానించిన రవి గౌడ్



**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** గౌడ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన మోటపోతుల అరుణ్ కుమార్ గౌడ్ డీఎస్సీలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందున గురువారం అతడిని గుండెబోయిన రవి గౌడ్ జిల్లా సంఘం కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ హాల్‌లో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి రవి గౌడ్, మోటపోతుల సురేందర్ గౌడ్, గట్టు శంకర్ గౌడ్, వేముల దర్గు ప్రసాద్ గౌడ్, పులి ప్రకాష్ గౌడ్, తడుక బీష్మ గౌడ్, పైడిమల్ల రంజిత్ గౌడ్, పైడిమల్ల రామన్న గౌడ్, పైడిమల్ల రాజేష్ గౌడ్, మోటపోతుల సాత్విక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోషక ఆహారం మనిషికి అమృతం వంటిది

### బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభించిన మంత్రి
### మహిళలతో బతుకమ్మ ఆడిన సీతక్క

**మంగపేట అక్టోబర్3, ప్రభాతవార్త** గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల్లో పోషణ లోపాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గురువారం మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. అదే విధంగా మంగపేట మండల కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణం కోసం 52లక్షలతో నిర్మాణం పనులను మంత్రి ప్రారం భించారు. పోషకాహారం మనిషికి అమృతం లాంటిదని గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల్లో పోషణ లోపాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. గురువారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మహిళా అ భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషన్ మా సంబరాలు జిల్లా స్థాయిలో ముగింపు వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ సమాజం ఎంత నాగరికంగా అభివృద్ధి చెందుతుందో అంతగా కలుషితం అవుతుందని ఈసృష్టిలో కలుషితం కాని పదార్థం ఏదైనా ఉంది అంటే అవి కేవలం తల్లిపాలే నని అంత స్వచ్ఛమైన తల్లిపాలు ముఖ్యంగా ముర్రుపాలు బిడ్డకు అమృతం వంటిదని అవి బిడ్డకు నిండు నూరేళ్ళ భవిష్యత్‌ను ఇస్తాయని ఆమె అన్నారు. ములుగు జిల్లా అత్యది .కంగా మారుమూల గ్రామాల గిరిజన గూడేలు ఉన్నాయని, ఆగ్రామాల్లో అత్యధిక జనాబాకు ఆరోగ్య పరమైన అక్షరాస్యత చాలా ముఖ్యమని ఆమె అభిప్రాయ పడ్డారు. గ్రామ స్థాయిలో అంగన్‌వాడీలు గృహ సందర్శన చేసి ప్రభుత్వం ద్వారా



గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వారు మాత్రమే వినియోగించుకునేలా వాటి ప్రాముఖ్యతను వివరించేలా చూడాలని ఆమె కోరారు. అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం ద్వారా తెలంగాణా ప్రభుత్వం కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన పోషక ఆహారంతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను 6సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలకు అందిస్తున్నా మన్నా మన్నారు. 13మంది గర్భిణీ స్త్రీలకు మంత్రి చేతుల మీదుగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం మంత్రి, కలెక్టర్ మహిళలతో కలిసి బతుకమ్మ వేడుల్లో పాల్గోన్నారు. అదే విధంగా మంగపేట మండల కేంద్రంలో 52లక్షలతో నూతన బస్టాండ్ నిర్మాణం పనులను ఆర్‌టీసీ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జి సంపత్‌రావు, మండల ప్రత్యేకాధికారి తుల రవి, వివిధ శాఖల జిల్లా, మండల, స్థాయి అధికారులు, ఐసీడీఎస్, సీడీపీఓ, ప్రేమలత, మల్లీశ్వరీ, ముత్తమ్మ తదితరులు పాల్గోన్నారు.

# ఐటిడిఏ దృష్టికి భూపతిపురం సమస్యలు

### ఎన్నో ఏళ్లగా పట్టించుకోని సమస్యలు
### కనిగిమాగు వాగుపై బ్రిడ్జిలేక వర్షాకాలంలో ఇక్కట్లు
### బడే రాజు ఇంటి గొత్తి గుంపు వరకు రోడ్డు వేయాలి
### ఈ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు తెలిపినా పట్టింపులేదు

**తాడ్వాయి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** మారుమూల గ్రామాల గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకే ఐటిడిఏను నెలకొల్పారు. ఇందులో పని చేస్తున్న అధికారులు నిర్లక్ష్యం మూలంగానే గిరిజనుల సమస్యలు పరిష్కారం కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. తాడ్వాయి మండలం భూపతి పురంలో నెలకొన్న సమస్యలతో సతమతమవుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. చాలా కాలంగా ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామంలో శివారులోగల కనిగిమాకు ఎళ్లకాలం ప్రవహిస్తుంది. వర్షాలు కురిస్తే దాటలేని విధంగా ఉంటుంది. గ్రామస్తులు పొలాలన్నీ వాగవతలే ఉన్నాయి. వాగుపై కాజ్‌వే నిర్మిస్తేనే సౌకర్యంగా ఉంటుంది. అదే విధంగా బస్టాండ్‌లోని బడే రాజు ఇంటి నుండి రోడ్డంతా పాడయై కంకరు తేలింది వర్షాలు కురిస్తే రోడ్డుపై ఉన్న మట్టి మొత్తం బురదగా మారుతుంది. గ్రామస్తులు నడవలేని పరిస్థితి ఉంటుంది గ్రామస్తులంతా ఈ రోడ్డు ద్వారానే వెళ్లేది. గ్రామానికి అధికారులు వచ్చినప్పుడు రోడ్డు బాగు చేయమని వినతిపత్రాలు కూడా ఇచ్చామని తెలుపుతున్నారు. వేసవి కాలంలో పొలాల





వద్దకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా, లక్ష్మీపురం సమీపంలో పొలాల వద్దకు వెళ్లాలంటే వాగు దాటాల్సి వస్తుంది. గ్రామస్తులంతా శ్రమదానం చేసి రాళ్లు వేసి రోడ్డు తయారు చేసుకున్నారు. బాగా వర్షాలు కురవడంతో ఆ రాళ్లు కొట్టుకుపోయాయి. ఐటిడిఏ పీవోను కలిసేందుకు వెళ్తున్నామని తెలిపారు. ఐటిడిఏలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌కు వెళ్లి భూపతిపురం సమస్యలు తెలియజేస్తామని అన్నారు. గ్రామ పెద్దలు తల్లడి లక్ష్మయ్య, బడే రాంబాబు, తాటి మల్లయ్య, బచ్చలి వెంకటేష్, ఎట్టి నాగేష్, ఎట్టి వెంకటేష్, బడే రాజు, ఎట్టి లక్ష్మయ్యలు మాట్లాడుతూ చాలా కాలంగా ఈ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.

# రహదారిపై దుమ్ము ధూళి భరించలేక రోడ్డెక్కిన ప్రజలు

**వెంకటాపురం అర్బన్,ప్రభాతవార్త:**

వెంకటాపురం టు భద్రాచలం రహదారి రోడ్డు మరమ్మత్తుల పనులు రెండు సంవత్సరాలు అయినా నేటికీ పూర్తికానందున ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. అంతేకాక మండలంలో ఇసుక లారీలు రేయింబవళ్లు రాకపోకల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు దుమ్ము ధూళిలతో శ్వాసకోస వ్యాధులతోపాటు అనారోగ్య పాలవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. కాంట్రాక్టర్లు పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపురం పట్టణ ప్రజలు బుధవారం మధ్యాహ్నం వేప చెట్టు సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఇరువైపులా కిలోమీటర్ కొద్దీ లారీలు నిలిచిపోయాయి. సుమారు గంటకుపైగా ప్రజలు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ స్తంభించబోయింది. రోడ్డు మరమ్మతులు విషయంపై ఆర్ అండ్ బి కాంట్రాక్టర్‌లను ప్రశ్నించగా ఇసుక లారీలు నిలిపివేయండి అప్పుడు రోడ్డు పోస్తామని సమాధానం చెప్తున్నారని ప్రజలు తెలిపారు. వేలాదిమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంకటాపురం టు భద్రాచలం రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రజలు రహదారి కాదని యమపురికి రహదారిగా



మారిందని ప్రజలు శాపనార్థాలు పెడుతూ పాలక ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటివరకు మూడు నుంచి నాలుగు సార్లు రాస్తారోకో చేసిన ఏ అధికారులు కానీ రాజకీయ నాయకులు గాని పట్టించుకోవట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఆందోళనకారులతో చర్చలు జరిపారు. రోడ్డు మరమత్తు పనుల విషయంపై ఉన్నతాధికారులతో సంబంధిత ఆర్ అండ్ బి అధికారులతో కాంట్రాక్టర్‌లతో మాట్లాడి రోడ్డు పనులు తొలగిపోయే విధంగా కృషి చేస్తానని పోలీసుల హామీ ఇవ్వడంతో రాస్తోరోకో విరమించారు.



## ఏటూర్‌నాగారం వార్త

# కొలువుదీరిన దుర్గామాతలు


### అట్టహాసంగా ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రులు

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోగల పలు ఆలయాల్లో దుర్గా మాతలు కొలువు దీరారు. శ్రీ దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో మరియు శివాలయంలో, రామాలంయలో, సాయి బాబా ఆలయంలో శ్రీ దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీల వారు, భవానీ మాలాదారణ భక్తులు భక్త జన సమూహం నడము, మహిళలు, చిన్నారుల నడము దుర్గా మాతలను పుర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకొని వచ్చి వేద మంత్రాల నడము ఆయా మండపాల్లో దేవీ మాతను ప్రతిష్టాపన చేశారు. ఈసందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొదటి రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకొని భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### -సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్‌రెడ్డి



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య, గోవిందరావుపేట మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు గురువారం చల్వాయి జారుడుబండ గుత్తికొయ్యగూడెంలో ఎనిమిది మందికి మలేరియా టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా విష జ్వరాలపై పద్దెనిమిది ఇండ్లను ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గుత్తికొయ్యగూడెం ప్రజలు నివాస ప్రాంతాల చుట్టు ప్రక్కల మురుగు నీరు నిల్వలేకుండా, పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని, కాచి వడగట్టిన గోరు వెచ్చని నీటిని తాగడం, ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భూక్యా జంపయ్య మాట్లాడుతూ గ్రామంలో ఏ చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చిన చల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని అన్నారు.

# వైభవంగా మొదలైన దేవీ శరన్నవరాత్రి వేడుకలు

**మంగపేట అక్టోబర్3, ప్రభాతవార్త** మంగపేట మండలంలో దేవీ శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయాల ఆవరణలో, ప్రత్యేకగా ఏర్పాటు చేసిన మండపాల్లో దుర్గాదేవి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8గంటలకు గణపతి పూజ, పుణ్యహావచనం, రక్షాబంధనం, అమ్మవారి దీక్షాధారణం, అఖండ దీపారాధన కార్యక్రమాలను నిర్వహించి అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో, మంగపేట శివాలయంలో బాల త్రిపురా సుందరి, కమలాపురం బంగారు మైసమ్మ ఆలయంలో లక్ష్మీదేవి రూపంలో అమ్మవారిని అలంకరించారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన

### ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమవతి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి గురువారం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాదుల తీవ్రత, మందుల సరఫరా, వైద్యుల లభ్యత, ల్యాబ్ పరీక్షలు, వైద్య సేవలను పరిశీలించారు. అదేవిధంగా జనవరి నుండి సెప్టెంబర్ వరకు నమోదైన డెంగ్యూ, మలేరియా వివరాలతో పాటు ఖాళీగా ఉన్న డాక్టర్ల, వైద్య సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని అంతేగాకుండా హెచ్ఐవి స్క్రీనింగ్ కోసం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో పనిచేసే యంఎల్‌హెచ్‌పిలు చేయాలని పాజిటివ్ నిర్ధారణ అయితే జిల్లాకేంద్రంలోని ఐసిటిసి సెంటర్‌కు పంపించి కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. వారి వెంట



అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెడెంట్ డాక్టర్ వెంకట్, డిఎంహెచ్ఓ డాక్టర్ మురళిధర్, ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, ఫిజిసియన్ డాక్టర్ సుధాకర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలి



### డిప్యూటి డీఎంహెచ్‌వో డా.ప్రకాష్

**చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
వ్యాదులను ప్రాథమిక దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడుకోవాలని నర్సంపేట డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో డెంగ్య వ్యాది లక్షణాలతో సంగెం కళ్యాణి అనే విద్యార్థి మృతిచెందిన విషయం తెలిసిందే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డాక్టర్ సరోజ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులు పంపిణి చేశారు. కాగా డిప్యూటి డీఎంహెచ్‌వోతో పాటు ఎంపిడివో శ్రీవాణి వైద్య శిబిరాన్ని సందర్శించారు. గ్రామంలోని వ్యాదిగ్రస్తుల జాబితా నివారణ చర్యలకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరమే కదా అని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కొద్దిపాటి అనారోగ్యానికి గురైన వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా వ్యాధులను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కాగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ గ్రామాల్లో నిరంతరం ఫీవర్ సర్వే చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాదులు ఇంకా ప్రభుత్వ సిబ్బంది ఆశా కార్యకర్తలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వైద్య శిబిరంలో సీహెచ్‌వో భద్రయ్య, సూపర్వైజర్లు రామేల్, కిరియ సిబ్బంది వెంకటరెడ్డి, సురేందర్, రమ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పక్కాగా నిర్వహించాలి..

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకోసం జరుగుతున్న సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపికచేసిన కుటుంబాలలో గురువారం నుంచి 7వ తేదీ వరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియకు సంబంధించిన సర్వేను జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 24వార్డులో, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కన్నాయిపల్లిలో కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జండర్, పుట్టిన తేదీ, వయసు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు. ప్రతీ రోజు కనీసం 50కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేర నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి కావాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జనగామ మండలం పెద్దతండా (వై) లో జరుగుతున్న సర్వేను అలాగే పాలకుర్తి మండలం రాఘవాపురంలో సర్వే తీరును అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పరశీలించారు. ఈసందర్భంగా సర్వే చేస్తున్న బృందాల వారికి తగుసూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత తహసీల్దార్ పాల్గొన్నారు.

## సిలబస్ పూర్తిపై దృష్టి సారించాలి: డీఐఈవో

### ఘనంగా భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు, సిలబస్‌పై దృష్టి సారిస్తూ భోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడిట్ విద్యాధికారి శ్రీధర్‌సుమన్ అన్నారు. గురువారం నాడు నర్సంపేట మండలంలోని పలు కళాశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. మండలంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలను సందర్శించి రికార్డులు, తరగతుల నిర్వహణ విద్యార్థులకందాల్సిన సౌకర్యాలపై పలు సూచనలిచ్చారు. కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచి లక్ష్యాలతో విద్యార్థులు అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రల అధ్యాయనం ద్వారా ఎప్పటికప్పుడు విద్యార్థులు ఆత్మ సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని, హాజరు పెంపు కోసం అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు బోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీషు ప్రాక్టికల్స్‌కు గాను సిద్దపరచాలలు, గ్రంథాలయం తదితర మౌళిక సదుపాయాలు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. జూ కళాశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సేవలను కళాశాల టైంటేబుల్ విద్యార్థుల ఫలితాలు, అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ దిలీప్, ప్రముఖ వ్యాపార వేత్త బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, కళాశాల చైర్మన్ గాదె సింధు, రమేష్, మదర్స్ ల్యాండ్ హైస్కల్ చైర్మన్ పాశికంటి రమేష్, సీనియర్ జర్నలిస్ట్ జినుకల రజిని కుమార్, కాసుల రవి, కుమార్, ప్రిన్సిపాల్ మనోహర్, సిబ్బంది రాజశేఖర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## డీఎస్సీ 2023కి ఎంపిక కాబడిన అభ్యర్థులకు శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

### 5 అక్టోబర్ 2024లోపు ధృవీకరణ పత్రాలు సమర్పించాలి



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ పోస్టులకు అర్హత పొందిన అభ్యర్థులు 5 అక్టోబర్ 2024లోపుగా వారి ధృవీకరణ పత్రాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 192 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి డీఎస్సీ పరీక్షల ద్వారా 576 మంది అర్హత పొందారని వీరిలో 1 : 3 ప్రకారం పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. 1:3 నిష్పత్తిలో ఎంపిక కాబడినటువంటి అభ్యర్థులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఐదవ తేది వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించబడుతుందన్నారు. అర్హత పొందిన వారికి త్వరలోనే అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సంప్రదించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ కోరారు.

## డిజిటల్ ఫ్యామిలీ సర్వేను పరిశీలించిన కలెక్టర్



**మహబూబాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
మున్సిపాలిటి పరిధిలోని రజాల్‌పేట్, సలార్‌తండలలో జరుగుతున్న డిజిటల్ ఫ్యామిలీ సర్వేను గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని దంతాలపల్లి రామవరం, మరిపెడ పట్టణం 14వ వార్డు, డిజిటల్ సర్వే జరుగుతుందని తెలిపారు. ఒకరికి ఒక డిజిటల్ ఐడి, మొత్తం ఫ్యామిలీకి డిజిటల్ ఐడి ద్వారా పూర్తిగా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించన మేరకు పక్కాగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సంబందిత రెవెన్యూ డివిజన్ అధికారులను ప్రత్యేక బృందాలను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు భగవాన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కంప్యూటర్‌సైన్స్ విభాగంలో శ్రీలేఖకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :**



అన్నామలై యూనివర్శిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధకురాలు తోటకూరి శ్రీలేఖకు డాక్టరేట్‌ను అన్నామలై యూనివర్శిటీ అధికారులు ప్రకటించారు. డా.శ్రీలేఖ రియాక్టీవ్ బ్లాక్ చైన్ మోడల్ అండ్ క్రిప్టోగ్రాఫిక్ టెక్నిక్స్ టు సెక్యూర్ ద క్లౌడ్ స్టోరోజ్ సిస్టం అనే అంశంపై కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు డా.ఎస్.విజయభాను, కోగైడ్ ఆచార్యపి.నిరంజన్‌రెడ్డి పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథాన్ని పూర్తిచేశారు. పీహెచ్‌డీ చేయడానికి తన భర్త డా.సోల్తీ కిరణ్‌కుమార్ ప్రోత్సాహంతోపాటు కుటుంబ సభ్యుల సహకారం వల్ల డాక్టరేట్‌ను సాధించానని డా.శ్రీలేఖ తెలిపారు. శ్రీలేఖ ప్రస్తుతం వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల బొల్లికుంటలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. డా.శ్రీలేఖను వాగ్దేవి కళాశాల యాజమాన్యం విద్యార్థులు స్కాలర్లు గ్రామస్తులు, అధ్యాపకులు అభినందించారు.

## క్యాంపు కార్యాలయంలో చండిక హోమం

### హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**పాలకుర్తి, ప్రభాతవార్త :**



పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో గురువారం చేపట్టిన చండికా హోమం సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజారామ్మోహన్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు వేదమూర్తులచే హోమం, చండీయాగం, ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్, జిల్లాకాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పట్టణ మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పట్టణపార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, ఆరం శ్రీను, సలీం, యాకూబ్, ఆకుల నాగరాజు, సునీల్, శ్రీనివాస్, సోమన్న, గంగు నవీన్‌శర్మ, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డుల అందజేత

### రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

### పైలెట్ ప్రాజెక్టు సర్వేను దేశాయిపేటలో ప్రారంభించిన మంత్రి

### పాల్గొన్న నగర మేయర్ కమిషనర్, జిల్లా కలెక్టర్



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**
ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్టు రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ నగర పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేటలో గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేను మంత్రి అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రంలో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించే క్రమంలో రేషన్‌కార్డుల కోసం ప్రజలు నుంచి ఆర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ యూనిట్‌గా కార్డు అందజేయాలని సంకల్పించి సంబంధిత కుటుంబం యొక్క డేటాను కార్డులో నిక్షిప్తిమై ఉండేలా, దేశస్థాయిలో ఆధార్ కార్డుకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదేస్థాయిలో ఫ్యామిలీ కార్డు పని చేసేలా ఎక్కడి నుంచైనా ఈ కార్డు పని చేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్డును గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా సర్వే ప్రారంభించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చిందన్నారు. వాటిని నిరుపేదలకు అందేలా చూస్తామని, డబుల్ బెడ్ రూంలకు మరమ్మతులు చేసి నిరుపేదలకు అందజేస్తామని, తప్పులు హామీలు ఇచ్చే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

నగర మేయర్ సుధారాణి మాట్లాడుతూ డిజిటల్ ఫ్యామిలీ కార్డులు అందజేయడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా



ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. వ్యక్తిగత ఆధార్ కార్డు మాదిరిగా కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 12, 38 డివిజన్లను పైలెట్‌గా ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

**కలెక్టర్ డా.సత్యశారద మాట్లాడుతూ**
దారిద్ర్య రేఖకు దిగువన (బిపిఎల్) ఎగువన (ఎపిఎల్)తో సంబంధం లేకుండా ఒక కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు అందజేయడానికి పైలెట్‌గా 12వ డివిజన్‌ను ఎంచుకోవడం జరిగిందని, ఈనెల 3 నుంచి 7 వరకు సర్వే కొనసాగుతుందన్నారు. అనంతరం ఇంటింటి సర్వేలో పాల్గొని మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డా.సత్యశారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీలు డిజిటల్ కార్డుపై నగర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వర రాజు కుమారస్వామి, సురేష్ జోషి, పుర్జాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి.అయూబ్, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్, టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డును ఆవరించి పెరిగిన చెట్ల కొమ్మలు నరికివేత



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల పరిదిలోని పరకాల హుజురాబాద్ మేయిన్ రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరగిన చెట్ల కొమ్మలు రోడ్డును ఆవరించి ఉండడంతో నడికూడ గ్రామపంచాయతీ ఆద్వర్యంలో స్పెషల్ అధికారి చేతన్‌రెడ్డి చెట్ల కొమ్మల కటింగ్ పనులు చేపట్టారు.ఏపుగా పెరిగిన చెట్లు రోడ్డుకు ఆవరించి ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో ఎఇబ్బందులు కలగకుండా గ్రామ సిబ్బందితో చెట్ల కొమ్మలను నరికివేయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## నాణ్యత ఉంటేనే బిల్లులు చెల్లింపులు

### గ్రేటర్ కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**
అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతుందని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. గురువారం బల్దియా ఆధ్వర్యంలో 13వ డివిజన్‌లో పూర్తిచేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లింపు నిమిత్తం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా 13వ డివిజన్‌లోని ఎంహెచ్‌నగర్, చైతన్య కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాల్లో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ల నాణ్యత, రోడ్డు వెడల్పు, లోతు పరిశీలించారు. ఎంబి రికార్డు ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతలో లోపం ఉంటే బిల్లుల్లో కోత విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువు లోగా జరిగేలా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఈఈ శ్రీనివాసరరావు, డిఇ రంగారావు, ఏఈ కృష్ణమూర్తి, ముజిమ్మిల్ తదితరులు ఉన్నారు.

## శ్రీదేవి శర్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభించిన మంత్రి

### పాల్గొన్న నగర మేయర్, జిల్లా కలెక్టర్

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నర్సంపేట రోడ్డులో కొలువైన కనకదుర్గా మాత దేవాలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. మంత్రి సురేఖ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పట్టు వస్త్రాలు బహుకరించారు. ప్రత్యేక పూజల్లో మంత్రి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డా.సత్యశారద, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో కాంగ్రేస్ నాయకుల అత్యుత్సాహం

**నడికూడ,ప్రభాతవార్త:**
కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొందరు కాంగ్రేస్ నాయకులు అతుత్సాహం కనపరుస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులపై వ్యతిరేకత పెరిగింది.గత ఎమ్మెల్యే ఎన్నికల్లో పరకాల నియోజక వర్గంలో కాంగ్రేస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు.ప్రస్తుతం నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అవినీతికి ఎక్కడా తావు లేకుండా కరెప్షన్ లేని ఎమ్మెల్యేగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి ప్రజల్లో మంచి పేరుంది.కాని కొందరు నాయకుల అత్యుత్సాహం ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తీసుకువచ్చేలా ఉందని గ్రామాల్లో ప్రజలు మాట్లాడుకుంటున్నారు.మా ప్రభుత్వం వచ్చిందని కొందరు కాంగ్రేస్ నాయకులు గ్రామాల్లో అత్యుత్సాహం కనపరుస్తూ ప్రభుత్వ పథకాలపై కూడా లబ్ధిదారుల నుండి చేతివాటం చూపిస్తున్నట్టుగా ప్రజల నుండి వినపడుతున్న ఆరోపణలు.ఇటీవల నడికూడ బ్రాండ్ షాపులో అధిక రేట్లకు మందు విక్రయిస్తున్నారని పత్రికల్లో వచ్చిన ఆరోపణలను అవకాశంగా తీసుకొని మండలంలోని కాంగ్రేస్ పార్టీ కీలక నాయకుడు అక్రమాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి చర్యలు తీసుకునేలా చేస్తానని బెదిరింపులకు గురి చేసి చేతివాటం కనపర్చినట్టుగా సమాచారం.

## డీఎస్సీ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పక్కాగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ నియామక ప్రక్రియకు సంబంధించి అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. డీఎస్సీ-2024లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం స్థానిక జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాలలో జరుగుతుండగా గురువారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామక ప్రక్రియకు సంబంధించిన అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పక్కాగా చేపట్టాలన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడారు. కౌంటర్లను పరిశీలిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన కొరకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ)లకు రెండు కౌంటర్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ) లకు ఒకటి, తెలుగు, హిందీ పండిట్‌లకు ఒకటి, పీఈటీలకు మరొక



కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు డీఈవో కె.రాము వివరించారు. కాగా, గురువారం మొత్తం 514మంది అభ్యర్థులకు గాను 422మంది అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తయ్యిందని, మిగతా వారు రేపు హాజరు కావచ్చుని డీఈవో తెలిపారు. కలెక్టర్ వెంట ఉమ్మడి వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిశీలకులు విజయలక్ష్మీ, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, విద్యాశాఖ అధికారులు శ్రీధర్, రామరాజు పాల్గొన్నారు.

## మంత్రి సురేఖపై అనుచిత పోస్టులను ఖండించిన కొండా వీరాభిమాని కొడెంశివ

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**
మూడు రోజుల క్రితం అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖమ్మకు జరిగిన అవమానం తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానంగా భావిస్తున్నారని మహిళా మంత్రిపై అసభ్యకరంగా పోస్టులు చేసిన కేసిఆర్, కేటిఆర్‌లపై కొండా దంపతుల వీరాభిమాని కొడెం శివప్రసాద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వారు మంత్రి కొండా సురేఖకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# సర్వేపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త : అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీచేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం జరుగుతున్న సర్వే పూర్తిస్థాయిలోపక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతీ కుటుంబానికి బహుళ ప్రయోజనాలు చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకోసం ఆయా కుటుంబాలకు సంబంధించిన పక్కా వివరాలు నమోదు చేసేందుకు గాను నిర్వహించే సర్వే కార్యక్రమం మండలంలోని కన్నాయిపల్లి మాదారం గ్రామాలలో గురువారం ప్రారంభమైంది. పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలోని కన్నాయిపల్లిలో 196కుటుంబాలు, మదారంలో 178 కుటుంబాలతో కలిపి మొత్తం 374కుటుంబాలు ఎంపికచేశారు. కన్నాయిపల్లి గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకోసం నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమంలో కుటుంబ సభ్యులంతా పక్కాగా తమ వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వం నుంచి లభించే బహుళ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సర్వేలో కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, పుట్టిన తేదీ, వయసు కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్‌నెంబర్, అడ్రస్ తదితర వివరాలు పక్కాగా నమోదుచేయాలని సర్వే అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతీరోజు కనీసం 50కుటుంబాల సర్వే నిర్వహించాలన్నారు. ఒక్కో గ్రామంలో అధికారులు రెండుబృందాలుగా ఏర్పడి ప్రతీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు సంబంధించిన ఆధార్‌కార్డులు, పుట్టిన తేదీ, తదితర వివరాలు నమోదు చేసుకొని కుటుంబ సభ్యులందరిని ఒకేచోట నిలబెట్టి ఫోటో తీసుకుంటున్నారు. ఒక్కో కుటుంబ సభ్యుల వివరాల నమోదుకు పదినిముషాల సమయం పడుతుందని, రెండుగ్రామాలలో అనినకుటుంబ సభ్యుల వివరాల నమోదుకు సుమారు మూడు నాలుగు రోజుల సమయం పడుతుందని అధికారులు తెలియచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహిసిన్ ముక్తాబ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, డీఎల్‌పీవో వెంకటరెడ్డి, అర్చలు సాయిబాబ కిషోర్, ఎంఆర్ఐ శరత్, పంచాయతీ కార్యదర్శులు అంతగల్ల కుమార్, భాస్కర్, ఫిల్డ్ అసిస్టెంట్ ఉమ్మగోని సరిత, యాట మంగమ్మ, నిర్మల అరూరి సత్తమ్మ, ఉమ్మగోని రాకేష్ పాల్గొన్నారు



**- కలెక్టర్‌ను సన్మానించిన యువజన నాయకులు..:**

ఇంటింటా కుటుంబ సర్వే పర్యవేక్షణకోసం వచ్చిన జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను యువజన నాయకులు లోనె శ్రవణ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పండగకు ఊరెళ్లుతున్నారా జాగ్రత్తలు వహించండి

**- ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్**

చిల్పూరు, అక్టోబరు 3 ప్రభాతవార్త :



దసరా పండుగకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు పాటించాలని చిల్పూరు ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ సూచించారు. గురువారం ఎస్ఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ స్వగ్రామాలకు వెళ్లే వారికి పండగ వేళ ఊరికి వెళ్లితే తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంట్లో ఎవరూ లేకుండా వెళ్లిపోతే సొమ్మును జాగ్రత్త చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ రోజుల కంటే ఇలాంటి సందర్భాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతాయని తెలిపారు. దొంగలు నిఘా పెట్టి నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్తతారని హెచ్చరించారు. ఇంటికి తాళాలు వేసి ఊరువెళ్లాల్సి వస్తే తగిన ఏర్పాట్లు చేసుకున్న తరువాతే వెళ్లాలని చెప్పారు. లేదంటే తిరిగి వచ్చేలోపు దోపిడీకి గురయ్యే అవకాశం ఉందన్నారు. విలువైన వస్తువులు ఉంటాయో లేదో గ్యారంటీ ఉండదని తెలిపారు. ఈసందర్భంగా గ్రామాలలో తెలువని కొత్తమనుషులు వచ్చినట్లు, నిగాపెట్టడం కోసం పండుగ సందర్భంగా కొత్తబట్టలు అమ్మడానికి వస్తుంటారు. అనుమానం వచ్చినట్లయితే 100కు డయల్‌చేయాలని సూచించారు. ఊర్లకు వెళ్లాల్సి వస్తే విలువైన వస్తువులు, డబ్బులు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని లేదా ఇంట్లోనే రహస్యప్రదేశంలో దాచుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లుతున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. అలాగే ఇంటిచుట్టుపక్కల నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని మీ ఇంటిని గమనిస్తు ఉండాలని చెప్పడం మంచిదన్నారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛంద కమిటీలు నిర్వహింపు కోవాలని, ఎవరిమీదైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## బచ్చన్నపేట ఎస్ఐగా ఎండి. హమీద్

బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :



బచ్చన్నపేట స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎండి.హమీద్ బాధ్యతలు చేపట్టారు. బచ్చన్నపేట ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె.సతీష్ బదిలీ అయ్యారు. కాగా, వారి స్థానంలో ఎండి.హమీద్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## వీఎస్ఆర్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రులు

బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :



వీఎస్ఆర్ నగర్ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. వీఎస్ఆర్ నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనం, రుత్విగ్వరణంతో దుర్గామాత దేవీ నవరాత్రి ఉత్సవాలను ఆలయ అర్చకులు వైభవంగా ప్రారంభించారు. తొలిరోజు పూజల్లో భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు బాలా త్రిపురసుందరి అవతారంలో అమ్మవారు పూజలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో వెంకట్రాం దిలీప్, గొడుగు సంపత్, జంగసాయి, గొడుగు కరుణాకర్, గొడుగు సాయికుమార్, రెడ్డం వివేక్, ఆలేటి పండు, కాసర్ల ముకేష్, జంగ ప్రశాంత్, గొడుగు కార్తికన, పసుల కార్తిక్, గొడుగు విజయ్, జంగ స్వామి, జంగ నరేష్, గొడుగు సాయి, రెడ్డం యశ్వంత్, జంగభరత్, సానాది జయంత్, ఆలేటి కార్తిక్ జంగ నరేష్, గొడుగు నవీన్, పుట్ట సురేష్, పుట్టరవి, పుట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డు సర్వేను సందర్శించి అదనపు కలెక్టర్

పాలకుర్తి, అక్టోబరు 3 ప్రభాతవార్త :



పాలకుర్తి మండల కేంద్రం రాఘవాపురం గ్రామంలో జరుగుతున్న డిజిటల్ కార్డుల సర్వే పైలెట్ ప్రాజెక్టును సందర్శించి, తగు సూచనలు సలహాలు ఇచ్చిన అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, 182కుటుంబాలు సర్వే పూర్తి చేశారు. అనంతరం చీమల బావి తండాలో డిజిటల్ కార్డులు 158కుటుంబ సభ్యుల వివరాలు పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆర్ఐ రాకేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఫుట్‌పాత్‌లపై మొలిచి అడ్డుగా ఉన్న పిచ్చిమొక్కలు

దేవరుప్పుల, అక్టోబరు 3 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం పరిధి జనగామ-సూర్యాపేట రహదారి ఇరువైపులా పాదచారులు నడిచేలా ఫుట్‌పాత్‌లు నిర్మించారు, అప్పటి నుంచి ఫుట్‌పాత్‌లపై మహిళలు, యువతీ యువకులు పురుషులు తెల్లవారుజామున, సాయంకాలం వాకింగ్ చేసేవారు. ఈమధ్య సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయిన సంగతి అందరికి తెలిసిందే. అడపాదడపా పడుతున్న వర్షాలకు నెలరోజుల నుంచి ఫుట్‌పాత్‌లపై పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి పాదచారులకు ఇబ్బందిగా అనిపించి రోడ్డు వెంబడి నడుచుకుంటు వెళ్లుతున్నారుపాదచారులు. ఈ రహదారి నిర్వహణ టోల్‌పరిధిలోకి వస్తుందని స్థానిక పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ ఫుట్‌పాత్‌లపై పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించే వారు. కరువయ్యారని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఫుట్‌పాత్‌లపై పెరిగిన పిచ్చిమొక్కలు తొలగింపచేయించి పారిశుధ్య లోపం లేకుండా పాదచారులు నడిచేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అంజయ్యకు నివాళులర్పించిన మాజీమంత్రి

పాలకుర్తి, అక్టోబరు 3 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కారుపోతుల అంజయ్య మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా విస్నూరు గ్రామానికిచెందిన ఏదునూరి మల్లయ్య మరణించగా ఆయన భౌతికకాయాన్ని దయాకర్‌రావు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొబ్బాల అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నకీర్త యాకయ్య, మాజీ ఎంపీటీసీ కళింగరావు, కారుపోతుల వేణు, చలపతిరావు, బ్రహ్మాచారి, మండల గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాబోయే నూతనవధూవరులను ఆశీర్వదించిన ఇమ్మానుయెల్ రాజ్

రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లోరి పృథ్వీరాజ్ సోదరి అర్చన-అజయ్ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి కాంగ్రెస్ యువనా యకులు సింగపురం ఇమ్మానుయేల్ రాజ్ కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్యనాయకులు, మండల ముఖ్యనాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# డిజిటల్ స్మార్ట్ కార్డుల పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

<u>*నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త*</u>

పట్టణంలోని 18వ డివిజన్‌లో డిజిటల స్మార్ట్ కార్డు పైలెట్ ప్రాజెక్ట నర్సంపేట శాసన సభ్యులు మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు లాగా కాకుండా అన్నిటిని కలిపి ఒక్కటే స్మార్ట్ కార్డుగా కుటుంబ డిజిటల్ కార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేసుందని, అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజల దృష్టికి తీసుకెళ్లి చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ రాజకుమార్, కమీషనర్ జొన్న, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు, ఎలకంటి విజయ్‌కుమార్, మున్సిపల్ అధికారులు



తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో.....:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మదిర, మందపల్లి గ్రామంలో గురువారం తెలంగాణ ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అందేలా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలన్నారు. ఫ్యామిలి డిజిట్ కార్డు సర్వే ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం తీసుకుంటారన్నారు. అర్హులైన నిరుపేదలందరికి గృహాలు అందేవిధంగా కృషి చేస్తామన్నారు. 179 గ్రామాల్లో మదిరె మందపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట గ్రామంగా తీసుకోవడం ఎంతో సంతోషమన్నారు. ప్రతి నిరుపేద డిజిటల్ కార్డు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఫలాలను అందేవిధంగా పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఆర్డీవో కృష్ణవేణి, ఎంపిడివో డా.అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, డైరెక్టర్లు దంజ్యానాయక్, రామారావు, డీటీ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

<u>*నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త*</u>



నర్సంపేట శ్రీవాసవి కన్యకా పరామేశ్వరి దేవాలయంలో వేద పండితులచే శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవముల వేద పండితులచే రంగ రంగ వైభవంగా నిర్వహించుచున్నారు. అమ్మవారి అవతార శైలపుత్రి అలంకరణ బాల త్రిపురసుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ కార్యక్రమాన్ని మండల కమిటీ అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అంచూరు కృష్ణమూర్తి, నల్లమల్ల కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, పబ్బ రమేష్, వంగేటి గోవర్ధన్, వేముల రాజు, గారెపల్లి శ్రీనివాస్, బాదం విజయ్, రాయపూడి హరికృష్ణ, దొడ్డ రవీందర్, చకిలం కృష్ణమూర్తి, మాదారపు చంద్రశేఖర్, మాదారపు రవీంద్ర, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

<u>*ఖానాపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త*</u>



దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని మండల కేంద్రంలోని రామాలయంలో బుదరావుపేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో రంగాపురంలో అశోక్‌నగర్ గ్రామాలలో దేవీన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా పూజలు నిర్వహించారు. హిందువులు అత్యంత భక్తి శ్రద్దలతో అమ్మవారు నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటారు. భక్తులు ఎంతో నిష్టగా ఉంటూ అమ్మవారిని కొలిచి కోరిన కోర్కెలు తీర్చమని వేడుకుంటారు. ఈ నవరాత్రులలో అమ్మవారు ఒక్కోరోజు ఒక్కో అవతారంలో దర్శనమిస్తారు. నవరాత్రుల్లో మొదటి రోజున దుర్గామాత శైలపుత్రికగా దర్శనమిస్తారు. మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో ఆచార్యులు పర్వతపు శివశాస్త్రి అయ్యగారు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులందరు ఈ తొమ్మిది రోజులు నియమ నిష్టలతో ఉంటూ అమ్మవారి పూజలు చేసినట్లయితే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

## ఉద్యమకారున్నే కేయూ రిజిస్టర్‌గా నియమించాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

<u>*నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త*</u>



కాకతీయ యూనివర్సిటీ వీసీగా తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం కలిగిన వ్యక్తినే నియమించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. నేడు వీసీ నియామకం కోసం కమిటీలో సభ్యులైన జెఎన్‌టియు రిటైర్డ్ వీసీ ప్రొ.ఆవుల దామోదర్, విద్యాశాఖ నుంచి జమ్ము యూనివర్సిటి వీసీ ప్రొఫేసర్ సంజీవ్‌జేన్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీహెచ్ శాంతకుమారిలను నియమించారని కేయూ వీసీ కోసం 158మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వీరిలో కేయూ నుంచి నలుగురు ప్రొఫేసర్లు, 8మంది రిటైర్డ్ ప్రొఫేసర్లు ఉన్నారన్నారు. తెలంగాణ ఉద్యమ రణకేంద్రంగా కాకతీయ యూనివర్సిటి విలసిల్లినందున వీసీ నియామకంలో ఉద్యమకారునికే ప్రధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు ఎంపిక

<u>*దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త*</u>



మండల కేంద్రానికి చెందిన ఆదర్శవాణి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నగనబోయిన రవి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత నెల 30న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14, 17 బాలబాలికల రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అపర్ణ 58 కేజీలు, లెంకాల వర్ష 46 కేజీల విభాగంలో మొదటి బహుమతి సాధించారు. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఆటలతో క్రమశిక్షణ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి, కోచ్ ఇటుకాల దేవేందర్, పీఈటీలు అంజద్‌పాషా, విజయ్, సందీప్, చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముత్తోజిపేట జీపీలో మూడు లక్షల నిధుల దుర్వినియోగం

**-విచారణ జరపాలని ఎంపిడివోకు వినతిపత్రం**

<u>*నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త*</u>




మండలంలోని ముత్తోజిపేట గ్రామ పంచాయతీలో రూపాయలు మూడు లక్షల నిధులు దుర్వినియోగమయ్యాయని, ఇట్టి నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నాంపెల్లి విజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపిడివోకు వినతిపత్రం అందించారు. గ్రామ పంచాయతీలో ఎలాంటి తీర్మానం లేకుండా రూపాయలు మూడు లక్షలు సర్పంచ్, ఉపసర్పంచ్ తీసుకొని సొంతానికి వాడుకున్నారన్నారు. ఇట్టి నిధులపై ఆరా తీయగా ఉపసర్పంచ్ రాగిశెట్టి బుచ్చయ్య స్మశాన వాటిక నిర్మాణానికి వాడుకున్నాడని తెలిసిందన్నారు. స్మశాన వాటిక నిర్మాణ అనంతరం బిల్లులు వచ్చిన తర్వాత అట్టి రూపాయలు మూడు లక్షలను తిరిగి గ్రామపంచాయతీలో జమ చేస్తానని చెప్పి ఇంత వరకు జమ చేయలేదని తెలిపారు. కావున ఇట్టి నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని కోరారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వేముల నవీన్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు దూపటి కుమారస్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. రహీమ్, కీసరి భరత్, రాజు, ప్రసాద్‌లు ఉన్నారు.

## సహకార సంఘంలో వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి

**-చైర్మన్ సత్యనారాయణరెడ్డి**

<u>*చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త*</u>



సహకార సంఘంలో దివంగత అర్షనపల్లి వెంకటేశ్వరావు సేవలు మరువలేనివని చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అన్నారు. సహకార సంఘ వ్యవస్థాపకులు క్రిమినల్ న్యాయవాది అయిన స్వర్గీయ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు 15వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చెన్నారావుపేటలోని పాత సొసైటి ఆవరణంలో ఉన్నటువంటి వెంకటేశ్వర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన వెంకటేశ్వర్‌రావు రైతుల సంక్షేమానికి కృషి చేశాడన్నారు. ఈ ప్రాంతంలో తొలిసారిగా సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చాడన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి లోటు తీరనిదన్నారు. ఆయన యొక్క ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, జంగిలి రాజు, బషీర్, శంకర్, నారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, సొసైటి సీఈవో చిట్టె రవి, కట్టారెడ్డి, రమేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

<u>*దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త*</u>



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు జిల్లా రెజ్లింగ్ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. ప్రతి క్రీడాకారుడు తమ ప్రతిభను కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, కోశాధికారి కందికొండ రాజు, కోచ్ ఇటుకాల దేవేందర్, పీడీ ఐలయ్యలు పాల్గొన్నారు.

# పతకాలను సాధించిన క్రీడాకారులను సన్మానించిన జీఎం

భూపాలపల్లి, అక్టోబర్03, ప్రభాతవార్త

కోలిండియా స్థాయి పోటీలలో పతకాలను సాధించిన భూపాలపల్లికి చెందిన క్రీడాకారులను ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ శాలువా కప్పి సన్మానించారు. ఒరిస్సాలోని ఎంసిఎల్ కంపనీలో కోలిండియా స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరుగగా కేటికే 6వ గనికి చెందిన కోల్‌కట్టర్ ఎస్ శ్రీనివాసరెడ్డి 100 కేజీల విభాగంలో బాడి బిల్డింగ్‌లో బంగారు పతకం, 93 కేజీల పవర్‌లిఫ్టింగ్ విభాగంలో బంగారు పతకంను సాధించారు. కేటికే 1వ గనికి చెందిన సీనియర్ అండర్ మేనేజర్ మీర్జా యాసిన్ బేగ్



120 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో సిల్వర్ పతకం సాధించారు. ఏరియా ఆసుపత్రికి చెందిన స్టాఫ్ నర్స్ పి శ్వేత 69 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. కేటికే 5వ గనికి చెందిన బదిలీ వర్కర్ పి శ్రీలేఖ్య 52 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. కేటికే 5వ గనికి చెందిన జనరల్ మజ్దూర్ డి అనూష 74 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈసందర్భంగా జీఎం కార్యాలయంలో గురువారం సాయంత్రం విజేతలను జీఎం అభినందించారు. పర్సనల్ మేనేజర్ కే మారుతి, డివైపిఎం గుండు రాజు, యూనియన్ నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ వై తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, అక్టోబర్03, ప్రభాతవార్త



తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవ అద్యక్షులుగా ఆకుల శ్రీనివాస్, గోవిందుల వెంకటరమణ, పాతూరు రాజిరెడ్డి, అద్యక్షులుగా దొడ్డ మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి శ్రీనివాస్, ఉపాద్యక్షులుగా వావిళ్ల రమేష్, కోశాధికారిగా జంజర్ల రవీందర్, సహాయ కార్యదర్శులుగా తాళ్లపల్లి శంకర్, రంగు రవీందర్‌గౌడ్, కన్వీనర్‌గా మురారి మొగిలి, మునుకుంట్ల సమ్మయ్య, ముఖ్య సలహాదారులుగా పెద్దోజు కుమారస్వామి, అట్కాపురం తిరుపతి, దానవేని వెంకటస్వామి, పినుమాండ్ల సాంబయ్య, బొల్లవేణి శ్రీనివాస్‌యాదవ్, పెద్దోజు సుదర్శన్, మట్టెల జైపాల్, రమేష్, సుధాకర్, వీరన్న తదితరులు ఎన్నికయ్యారు.

## కార్మికులకు రక్షణ ఏది...?

భూపాలపల్లి, అక్టోబర్03, ప్రభాతవార్త



ఉపరితల గనులలో పనిస్థలాలకు వెళ్లే కార్మికులకు రక్షణతో కూడిన ప్రయాణ సదూపాయం కల్పించాల్సి ఉండగా నిభందనలకు విరుద్ధంగా వ్యాన్ వంటి వాహనంలో తీసుకెళ్లటం పట్ల కార్మికులకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 పనిస్థలంకు వెళ్లటం కోసం రక్షణ సూత్రాల ప్రకారం క్యాంపర్, బోలేరో వాహనంను వినియోగించాల్సి ఉండగా గురువారం వ్యాన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో విధులకు హాజరైన కార్మికులు ఆందోళన చెందుతున్నారు. బెంచ్‌ల నుండి వెళ్లాల్సిన క్రమంలో వ్యాన్ ప్రమాదకరంగా ఉంటుందని, ఈ విషయంలో అధికారులు రక్షణ నిభందనలు పాటించటం లేదని ఆరోపిస్తున్నారు.

## ఘనంగా దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు

భూపాలపల్లి, అక్టోబర్03, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ఉత్సవాలను నిర్వహించుటకు ఆయా కమిటీలు ఏర్పాట్లు చేశాయి. ఈనెల 3 నుండి 12 వరకు పూజా కార్యక్రమాలను నిర్వహించటం జరుపనున్నారు. ఈ నెల 3న బాలత్రిపుర సుందరి దేవి, 4న గాయత్రిదేవి, 5న అన్నపూర్ణదేవి, 6న లలిత త్రిపురసుందరీదేవి, 7న మహాచండీదేవి, 8న మహాలక్ష్మిదేవి, 9న సరస్వతిదేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసురమర్ధినిదేవి, 12న రాజరాజేశ్వరీదేవిగా అమ్మగారు దర్శనమిస్తారని ఆలయ కమిటీ పేర్కొంది. ఈనెల 8న భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్ తెలిపారు.

## కేటికే 6వ గని ఫిట్ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, అక్టోబర్03, ప్రభాతవార్త



సింగ రేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాల పల్లి ఏరియా లోని కేటికే 6వ గని ఫిట్ కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులు ఎంవి రావు, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడిపే చక్రపాణి ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫిట్ కార్యదర్శిగా కుమ్మరి శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా జమ్మిడి రాజన్న, కమిటీ సభ్యులుగా గడప గోపి, దుర్గం తిరుపతి, దుర్గం రాయలింగు, ఆరేపల్లి అజయ్‌కుమార్, కుమ్మరి అంజితో పాటు మరో నలుగురు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ మండల శ్రీనివాస్, నాయకులు రేణుకుంట్ల మల్లేష్, కాపు శ్రీనివాస్, పి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం మండలంలోని వివిధ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు పనులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ముందుగా శాంతినగర్, సుభాష్‌నగర్, అశోక్‌నగర్ కొత్తకాలనీ, ఏఎస్ఆర్ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, అభయ ఆంజనేయ స్వామి ఎదురుగా డ్రైనేజీ, కాలనీలో రహదారి లేక ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వారి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంక్టరావు రోడ్లు, డ్రైనేజీలకు సంబందించిన అధికారులతో మాట్లాడి నిధులను మంజూరు చేయించారు. అట్టి పనులకు గురువారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు బ్రహ్మరథం పట్టారు. అదేవిధంగా అశోక్‌నగర్ కాలనీలో కరెంటు స్థంబాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుపగా అధికారులతో మాట్లాడి కరెంటు స్థంబాలు వేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బోగాల శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎం.డీ.నవాబ్, అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, చుక్క సుధాకర్, మామిడి పుల్లారెడ్డి, భీమవరపు వెంకట్‌రెడ్డి, చేగొండి శ్రీనివాస్, దుద్దుకూరి సాయిబాబా, ఒగ్గె రమణ, కాపుల శ్రీను, రసమళ్ళ రాము, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, అవునూరి దుర్గాప్రసాద్, కొప్పుల రాజా, జామిర్, మహిళలు గంగాభారతి, లక్ష్మీకాంతం, కాసింబీ, సాయికుమారి పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల మొదటి శాఖ మహాసభను ప్రారంభిస్తూ సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే.బ్రహ్మచారి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో లక్షలాది మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు అభద్రత భావంతో పనిచేస్తున్నారని, ఎప్పుడు ఎవరి ఉద్యోగం ఊడుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నారని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులనే వారే లేకుండా అందరిని పర్మినెంట్ చేస్తానని చెప్పినందున ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేసి వారందరికి భరోసా కల్పించాలని అన్నారు. అనంతరం జరిగిన మహాసభలో పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ అందరికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతనం నూతన శాఖ కార్యదర్శిగా అబ్బా రామాను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం.బీ.నర్సా రెడ్డి, నకిరికంటి నాగరాజు, పార్టీ సభ్యులు కృష్ణ, నరసింహారావు, రమణ, అంజలి, గీత, కుమారి, వెంకటరమణ, మెహబూబ్, తదితరులు పాల్గొన్నారు.




## నంది పురస్కార్ అవార్డును అందుకున్న సాకేత్

భూపాలపల్లి, అక్టోబర్03, ప్రభాతవార్త



తెలంగాణ, ఆంద్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో ప్రతి ఏటా ఆశా ఆర్ట్స్ తాడేపల్లిగూడెంలో నిర్వహించిన పాడవే కోయిల స్వర్ణ నంది అవార్డ్ కార్యక్రమంలో భూపాలపల్లికి చెందిన మండల సాకేత్ నంది పురస్కారంను దక్కించుకున్నారు. హన్మకొండలోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజిలో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న మండల సాకేత్ గతంలో పలు ప్రాంతాల్లో జరిగిన పాటల పోటీలలో పాల్గొని అవార్డులను గెలుచుకోవటం జరిగింది. కాగా ఈనెల 2న తాడేపల్లిగూడెంలో జరిగిన స్వర్ణనంది అవార్డు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో సామజవరగమణ సినిమా పాట పాడి నంది పురస్కారంకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల సాకేత్‌కు ఆశా ఆర్ట్స్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరైన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆద్వర్యంలో మండల సాకేత్‌కు నంది పురస్కారంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులు శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమాదేవి, భీమవరం ఆర్కెస్ట్రా కళాకారులు అసోసియేషన్ అద్యక్షులు గాతల చక్రవర్తి, రిటైర్డ్ అధికారి వల్లూరి రవి, తబలా గురువు కేకే రాజు, వేగి శ్రీనివాసరావు, జానా ప్రసాద్, అల్లం శంకర్‌రావు, ఆశా ఆర్ట్స్ గౌరవ అద్యక్షులు పి భానుమూర్తి, అద్యక్షులు ఎంఆర్ ప్రసాద్, కన్వీనర్ ఎం కార్తీక్ పాల్గొన్నారు. భూపాలపల్లి సింగరేణిలో పనిచేస్తున్న మండల శ్రీనివాస్, సంపెల్లి రాజ్యలక్ష్మి కుమారుడు సాకేత్ స్వర్ణనంది పురస్కారంను అందుకోవటం పట్ల పలువురు హర్షం వక్తం చేస్తున్నారు.

## సుకుమా జిల్లాలో ఎదురుకాల్పులు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్‌లోని సుక్మా జిల్లాలో బొత్తలంక ఎర్రపల్లిలో మావోయిస్టులకు భద్రతా బలగాలు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. మావోయిస్టులే లక్ష్యం చేసుకుని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు గాయపడినట్లు సమాచారం. ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో జిల్లా ఫోర్స్ డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్), బస్తర్ ఫైటర్, కోబ్రా దళాలకు చెందిన అనేక బెటాలియన్‌లు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. 206,208,204, 203 కోబ్రా కార్ప్స్‌లోని దళాలు ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా ఉన్నాయి. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా బుధవారం చింతవాగు నది ఒడ్డున ఎదురుకాల్పులు జరిగాయి.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# మద్యం సేవించి వాహనాలు నడుపరాదు

**-పత్రాలు లేని వాహనాల సీజ్**

**-రూరల్ సిఐ సర్వయ్య**

మహబూబాబాద్,అక్టోబర్3,(ప్రభాతవార్త): మద్యం సేవించి వాహనాలు నడుపరాదని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు గురువారం మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో వాహన తనిఖీలు చేపట్టారు. నెంబర్‌ప్లేట్, హెల్మెట్ లేని పలు వాహనాలను సీజ్ చేశారు. వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే సమయంలో జరిగే ప్రమాదంలో తీవ్ర గాయాలతోపాటు మరణించే ప్రమాధం కూడా ఉందన్నారు. హెల్మెట్ ధరించి ఉంటే తమ నిండు ప్రాణాన్ని కాపాడుకోవచ్చన్నారు. హెల్మెట్ ధరించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని వారు సూచించారు. ఈ తనిఖీల్లో రూరల్ ఎస్సై దీపిక, కేసముద్రం ఎస్సై మురళి, ప్రొబెషనరీ ఎస్సై కోటేశ్వర్‌రావు, కేసముద్రం, కురవి పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర యోగా పోటీలకు ఎంపికైన మరిపెడ విద్యార్థులు

మరిపెడ,అక్టోబర్3,(ప్రభాతవార్త):





రాష్ట్ర యోగా పోటీలకు సబ్‌జూనియర్ విభాగంలో మరిపెడ విద్యార్థులు లోకేష్, ఆఫ్రిద్‌లు ఎంపికైనట్లు మరిపెడ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాద్యాయులు అనంతరావు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఆగస్టు 25న మహబూబాబాద్ జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో మరిపెడ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 4,5తేదీల్లో పటాన్‌చెరువు, సంగారెడ్డిలో జరుగబోయే పోటీలకు విద్యార్థులు హాజరవనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి, ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనాచారి, దేవ్లా, శ్రీశైలం, నెహ్రు, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదబేగం, సురేష్, బాబురావు, అనిత, సుధ, మంజుశ్రీ, పద్మలు సదరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## సిపిఎం పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

మరిపెడ,అక్టోబర్3,(ప్రభాతవార్త):



సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పుల్లూరి దేవయ్యను సిపిఎం గ్రామశాక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వామపక్షాలకు ఆదరణ లభిస్తుందని కమ్యూనిస్టు దేశాలైన క్యూబా, చైనా, వియత్నం, ఉత్తర కొరియా, లావోస్, శ్రీలంక దేశాలలో ప్రజలు కమ్యూనిస్టులవైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో స్పష్టంగా వైఫల్యం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాణాల రాజన్న, లక్ష్మారెడ్డి, దేవయ్య, పద్మ, లచ్చయ్య, రాములు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

**-సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

కురవి,అక్టోబర్3,(ప్రభాతవార్త):



గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని బలపాల గ్రామంలో ఏర్పాటు చేసిన మహాసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని వాటికి వ్యతిరేకంగా ఈ నెల 15 నుండి నవంబర్ 15వరకు విస్తృత పోరాటాలు నిర్వహించాలన్నారు. బలపాల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి గ్రామ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంధి కావాలని ప్రజాపోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా పిట్టల వెంకన్నను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, లాలయ్య, మల్లేడి కోటయ్య, కృష్ణయ్య, మోహన్‌రావు, దర్గయ్య, సుభద్ర, మల్లయ్య, కృష్ణ, శ్రీనివాస్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షునిగా సంకా బద్రినారాయణ

మహబూబాబాద్,అక్టోబర్3,(ప్రభాతవార్త):





పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షునిగా మూడవసారి సంకా బద్రినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక బాలాజీ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా మిర్యాల సతీష్‌రెడ్డితో పాటు 45మంది ఉపాధ్యాయులు జిల్లా కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో సంకా బద్రినారాయణ మాట్లాడుతూ జిల్లాశాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్నందున ఉపాధ్యాయులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం పటిష్టతకు కృషిచేస్తానని, ప్రాథమిక సభ్యులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల సాధనకై ఎల్లవేళలా కృషిచేస్తానన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపెన్ విధానాన్ని పునరుద్దరించడానికి తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రాంజీనాయక్, సుజాత, మురళీధరస్వామి, గీత, వెంకటరెడ్డి, హల్యా, మహమూద్‌అలీ, కనకయ్య, వెంకన్న, లక్ష్మారెడ్డి, భవాని, ప్రవీణ్, శంకర్, నాగరాజు, కౌసల్య, శేఖర్, అశోక్, వీరన్న, భోజన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుక

బయ్యారం,అక్టోబర్3,(ప్రభాతవార్త):



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ రాజు అన్నారు. బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కళాశాల ఆవరణలో ఉంచి వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ కె.సంతోష్, అధ్యాపకురాళ్లు స్నేహ, సరిత, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి

కురవి,అక్టోబర్3,(ప్రభాతవార్త):



డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్యలు కోరారు. గురువారం సంబందిత వినతిపత్రాన్ని ఎంపిడివోకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడి నాసిరకంగా నిర్మించారని కనీస సౌకర్యాలైన రోడ్లు, సైడ్ కాలువలు, విద్యుత్, ఇంటినెంబర్లు లేవన్నారు. దీంతో డబుల్‌బెడ్ రూం ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిని వీరభద్రం, బాబు, వీరన్న, నరేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

బయ్యారం,అక్టోబర్3,(ప్రభాతవార్త): పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8న మెగా జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. గురువారం సంబందిత పోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. చాలా కంపెనీలతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో మెగా జాబ్‌మేళా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు.



## వీరభద్ర ఆలయంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారు

కురవి,అక్టోబర్3,(ప్రభాతవార్త):



దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో దుర్గామాత అమ్మవారు కొలువుదీరారు. ఆలయ ఈవో, సిబ్బంది అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేశారు. అనంతరం గణపతి పూజ, కలిశస్థాపన, మండపారాధన, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా మండలకేంద్రంలోని పలు ప్రాంతాల్లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామప్రజలు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వర్గపోరాటాలే లక్ష్యంగా పోరాటాలు సాగించాలి

గార్ల, అక్టోబర్3 (ప్రభాతవార్త):



వర్గపోరాటాలే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు క్షేత్రస్థాయిలో పోరాటాలు సాగించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని ముల్కనూరు గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి నరేంద్రమోడి కేంద్రంలో అధికారంలోకి వచ్చాకనే వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్లచట్టాలను తీసుకరావడం జరిగిందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకంలో నిర్దిష్ట అంశాలను మారుస్తూన్నారని వ్యవసాయ రంగాన్ని నీరుగార్చేలా చేస్తున్నాన్నారు. వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగకార్మికుల పక్షాన నిలబడి నిరంతరం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పిట్టల ఉపేందర్ అధ్యక్షతన ఈకార్యక్రమంలో భూక్య హరినాయక్, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, అలవాల సత్యవతి, జక్కా సత్యం, ఎల్లయ్య, రమేష్, బుజ్జి, ప్రవీణ్, తదితరులున్నారు.

# నిర్మాణాలపై కాలయాపన చేస్తే ఊరుకోం : బిఆర్ఎస్



*ఇనుగుర్తి,అక్టోబర్ 3, ప్రభాతవార్త*

ఇనుగుర్తి మండలంలో కలిసే ప్రసక్తే లేదని,నాడు అన్నవారే నేడు విలేకరుల సమావేశం పెట్టడం విడ్డూరంగా ఉందని,మండలం ఏర్పాటు కాకపోతే నేడు మీరు అనుభవిస్తున్న పార్టీ పదవులు ఎక్కడివని బిఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మండలానికి నూతన వ్యవసాయ అధికారి,విద్యాశాఖ అధికారిని నియమించటానికి అడ్డురాని కోర్టు కేసులు,కేవలం తహశీల్దార్, ఎంపిడిఓ, పోలీస్‌స్టేషన్ కార్యాలయాలు నిర్మాణం చేపట్టడానికే అడ్డువస్తున్నాయా అని ప్రశ్నించారు ? పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న మాట్లాడుతూ...మండలంలో విలీన గ్రామాలు నాటి ఎమెల్యే శంకర్‌నాయక్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చొరువతో చేరారని, ఈక్రమంలో ప్రతి తండాకు బిటిరోడ్డును వేయించిన ఘనత మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయకే దక్కుతుందన్నారు.మండల కేంద్రంలోని పాఠశాలలో తక్షణమే యుద్ధప్రతిపాదికన రూ.10లక్షలలో రెండు గదులు ఏర్పాటు చేస్తామని పత్రికాముకంగా చెప్పినప్పటికి నెలలు గడుస్తున్నా ఇంతవరకు టెండర్లు పిలువకపోవడం బాదకరం అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కల్వర్టులు తెగితే వచ్చి చూశారే తప్పా నిర్మాణాలేవని ఎద్దేవా చేశారు.దసరా తరువాత నిర్మాణాలపై ఆందోళన చేపడు తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,రామన్న నాయక్,మామిడి శోభన్,పింగిలి శ్రీనివాస్,దేవేందర్,గండు నాగయ్య,వీరు నాయక్,రవి,నరేందర్,వివిద గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మతల్లి విగ్రహానికి భూమిపూజ

*ఇనుగుర్తి,అక్టోబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో మామిడి వంశ కుటుంబ సబ్యుల సహోకారంతో కెక్కెర్లవాణి కుంట సమీపంలో మామిడి సోమయ్య చేతుల మీదుగా గురువారం గ్రామప్రజల సమక్షంలో బతుకమ్మతల్లి విగ్రహానికి భూమిపూజను నిర్వహించారు.ఈ సందర్భంగా మామిడి కుటుంబ సభ్యులు బతుకమ్మ విగ్రహాన్ని నెలకొల్పడంపై గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి శోభన్,మాజీ ఎంపిటీసిలు మంజుల మంగ్యానాయక్,మామిడి జనార్ధన్,వీరభద్రయ్య,మాలోతు మంగ్యా,బానోతు సూర్య,మలిశెట్టి శ్యామ్,మద్దికుంట్ల వెంకన్న,మామిడి సారయ్య,బొల్లు సంపత్,స్టాలిన్ గ్రామప్రజలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డికి గాయాలు

### కాసం ప్రారంభోత్సవంలో అపశృతి

*తొర్రూరు,అక్టోబర్3,ప్రభాతవార్త*




తొర్రూరు పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి గురువారం పాలకూర్తి కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేయగా,షాపింగ్‌మాల్ ముందు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభా వేదికపైన నిల్చుండి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజలకు ఝాన్సీరెడ్డి అభివాదం చేస్తున్న క్రమంలో వేదికపైకి ఎక్కువ మంది ప్రజలు ఒక్కపారిగా ఎక్కడంతో వేదిక బరువును తట్టుకోలేక కూలడంతో ఝాన్సీ రెడ్డి కిందపడటంతో ఆమే కాలికి తీవ్రగాయమైంది.హుటాహుటినా పార్టీ శ్రేణులు తొర్రూరులోని ఓ ప్రవేట్ అస్పత్రికి తరలించి,ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం హైద్రాబాద్‌లోని అపోలో అస్పత్రికి తరలించారు.

## ఇంటింటా డిజిటల్ కార్డుల సర్వే

*దంతాలపల్లి,అక్టోబర్ 3,ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు కుటుంబ డిజిటల్ కార్డుల జారీకోసం గ్రామంలో అధికారులు సర్వే నిర్వహించారు.ఇంటింటి సర్వే కార్యక్రమంలో బాగంగా అధికారులు కుటుంబ సభ్యుల వివరాలు స్వీకరిస్తూ,కుటుంబ యజమానిగా మహిళా పేరును నమోదు చేసుకున్నారు.కాగ ఈ కార్యక్రమాన్ని అర్డిఓ నర్సింహారావు పరిశీలించారు.అనంతరం అర్డీఓ నర్సింహారావు మాట్లాడుతూ....ఇది ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాతమ్మక కార్యక్రమం ఐనందున ప్రజలు సమాచారం ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్‌రావు,అర్ఐ నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టి సత్తాచాటాలి

*గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కాంగ్రెస్‌పార్టి అభ్యర్థుల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేసి పార్టి సత్తాచాటాలని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్ అన్నారు. ఆల్‌ఇండియా రాజీవ్‌గాంధి గ్వరబాయ్ మత్రో వ్యవస్థాపక అద్యక్షులు జర్పుల లచ్చిరాం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పథకాలు అర్హులందరు సద్వినియోగం చేసుకొనేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. గార్ల రైల్వేస్టేషన్‌లో ఇంటర్‌సిటి, శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదల, జిల్లా కేంద్రం నుండి గార్లకు బస్సు సౌకర్యం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో సంబాషించి ఏర్పాటుకు కృషి చేశారు. అనంతరం జర్పుల లచ్చిరాం దంపతులు ఎంపి బలరాం నాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కాంగ్రెస్‌పార్టి గార్లమండల సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, సూరపురెడ్డి వెంకటరెడ్డి, ఆళ్ళ సాంబశివరావు, గుండా వెంకటరెడ్డి, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, మాజీఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, కొనతం సత్యనారాయణరెడ్డి, జర్పుల పృధ్వీరాజ్‌నాయక్, బాదావత్ రవి, బాణోత్ హథీరాంనాయక్, మాళోత్‌బిచ్చా, మహ్మద్ హకీం, యూత్ నాయకులు ఎర్రగడ్డ శ్రీనివాస్, గోసు నగేష్, రాహుల్‌నాయక్, సర్వేస్, భాస్కర్‌నాయక్, భీముడు నాయక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## వెంకటరత్నం ఆశయాలు స్ఫూర్తిదాయకం

*గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:*



పార్టి బలోపేతంతో పాటు నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషిచేసిన సిపిఐ పార్టి నాయకులు కట్టెబోయిన వెంకటరత్నం ఆశయాలు స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి అన్నారు. గురువారం మద్దివంచ గ్రామంలో పార్టి శాఖకార్యదర్శి దూపాటి జనార్ధన్ అద్యక్షతన జరిగిన వెంకటరత్నం సంస్మరణసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వెంకటరత్నం మరణం సిపిఐపార్టికి తీరని లోటన్నారు. పార్టికి కట్టుబడి నిబంధనల మేరకు పార్టి బలోపేతానికి తనకొనూపిరి వరకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పార్టి రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, ఖమ్మం డిసిసిబి మాజీచైర్మన్ కూరాకుల నాగభూషణం, న్యాయ వాది మేకల సుగునారన్, బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, వేసిరెడ్డి నాగేశ్వరావు, బోడ మోహన్‌కృష్ణ, బండిసత్యం, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియా కుల రామారావు, జిల్లా నాయకులు గండా వెంకటరెడ్డి, సిపిఎం నాయ కులు ఇమ్మడి గోవిందు, సారిక శ్రీనివాస్, నాదెండ్లపద్మ, రాగం రమేష్, సిపిఐఎంఎల్ గౌనిభద్రయ్య, కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

## మృతురాలు కుటుంబాన్ని ఎంపి పరామర్శ

*ఇనుగుర్తి,అక్టోబర్ 3, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన మృతుల కుటుం బాలను మహాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ స్ధానిక కాంగ్రేస్ నాయకులతో కలిసి గురువారం పరమార్శించారు.మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి బాబురావు సతీమణి రామతార మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపి వారి నివాసానికి వెళ్ళి మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపి వెంట నెల్లికుదురు జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,బైరు అశోక్,చిన్నాల కట్టయ్య, యాకుబ్‌రెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసొసియేట్ అధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి

*నర్సింహులపేట,అక్టోబర్ 3, ప్రభాతవార్త*



పిఅర్‌టియు జిల్లా అసొసియేట్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన అనుమాండ్ల వెంకట్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసంఘం మండల అధ్యక్షులు,కార్యదర్శి టి పూర్ణచందర్,కె సంజీవ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....ఈ ఎన్నిక కార్యక్రమం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని,ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి పిఅర్‌టియు ముందుంటుందన్నారు.కాగ జిల్లా ఉపాద్యక్షులుగా కొండ నర్సింహారెడ్డి,శేఖర్,వీరెందర్‌రెడ్డి,మోహన్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు

*చిన్నగూడూరు,అక్టోబర్3,ప్రభాతవార్త*

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో గతరాత్రి కురిసిన భారి వర్షానికి గ్రామానికి చెందిన కొంపల్లి రాంమూర్తి ఇల్లు పూర్తిగా నెలమట్టం అయింది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి తమవంతు సమాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షుడు యాకన్న, సభ్యులు బాలు, గ్రామపార్టీ అధ్యక్షుడు భద్రయ్య, మురళి, రమేష్, వీరాచారి తదితరలు ఉన్నారు.



# దేవీ శరన్నవరాత్రి వేడుకలకు శ్రీకారం

## బాలత్రిపురసుందరిగా అమ్మవారి దర్శనం

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



దసరా పర్వదినం నేపథ్యంలో నిర్వహించే దేవీ శరన్నవరాత్రి వేడుకలకు గురువారం శ్రీకారం చుట్టారు. లోక కంఠకులైన ఇద్దరు రాక్షసులను సంహరించేందుకు తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో అవతరించిన అమ్మవారిని తొమ్మిది రూపాల్లో తొమ్మిది రోజులు పూజించడమే ఈ శరన్నవరాత్రి వేడుకల ప్రత్యేకత. ప్రతి సంవత్సరం ఆశ్వియుజ మాసంలో పాడ్యమి తిథి నుండి నవమి తిథి వరకు ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా గూడూరు మండలంలో కూడా గురువారం అమ్మవారి నవరాత్రి వేడుకలను ప్రారంభించారు. తొలిరోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరిగా అలంకరించి పూజలు ప్రారంభించారు. స్థానిక సనాతశివాలయంలో సహజసిద్ధంగా కొలువైఉన్న పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి శరన్నవరాత్రి వేడుకలను మొదలు పెట్టారు. అదేవిధంగా షిరిడి సాయిబాబా మందిరంలో, పట్టణంలోని ప్రధాన రహదారిపై బెకరీ నిర్వాహకుడు హరీష్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి గ్రామాల్లో కూడా దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి గురువారం నుండి ఉత్సవాలు ప్రారంభించారు. తొమ్మిదిరోజుల పాటు అమ్మవారిని తొమ్మిది రూపాల్లో పూజించిన తర్వాత దసరా ఉత్సవం మరుసటి రోజు దుర్గాదేవి విగ్రహాలను నమిజ్జనం చేస్తారు.

## రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలి

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందజేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సందర్భంలో ఇచ్చిని ఆరు గ్యారంటీ పథకాల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఒక ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇప్పటి వరకు మిగిలిన గ్యారంటీ పథకాలు పూర్తిగా అమలు కాలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. వర్షానికి తెగిపోయిన చెరువులు, కుంటలు, రహదారులకు యుద్ద ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మఇళ్లు మంజూరు చేయాలని, వరదల వలన కోతకు గురైన సాగు భూములను బాగు చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందివ్వాలని వినతిపత్రంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ మండల కార్యదర్శి పెనక భరత్, ఎఐకెఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేష్, పడిగ శ్రీను, వెంకన్న, సమ్మన్న, యాకన్న, లక్ష్మయ్య, రజిత పాల్గొన్నారు.

## కోమట్లగూడెంలో దుర్గాదేవి ఉత్సవాలు ప్రారంభం

*గంగారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను గురువారం ప్రారంభించారు. మొదటి రోజు బాలత్రిపుర సుందరిగా అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. విగ్రహదాత సైప శశికళ, రాంచందర్ దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దుర్గాదేవి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సిహెచ్ సునీత, శ్రీనివాస్, జనగం కావ్యశ్రీ, కృష్ణస్వామి, జాడి సౌజన్య, దిలీప్‌చంద్ర దంపతులు, భోభన్‌బాబు, సతీస్, రాజ్‌కకుమార్, సాగర్, సుగుణ, సమ్మక్క, రమ, జ్యోతి, పాపమ్మ, రేణుక పాల్గొన్నారు.



## లోవొల్టేజీతో ప్రజల కష్టాలు

*కేసముద్రం, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యతో అనేక బాధలు పడుతున్నారు. మండలంలోని వ్య వసాయం చేసుకుంటున్న రై తులు రోజురోజుకు కీన్నర ుము న్నీర వుతున్నారు. విద్యుత్ సవ ుస్యలతో కరెంటు సరిగ్గా రాక లోవోల్టేజ్‌తో మోటార్లు కాలడం సరైన సవ ుయంలో కరెంటు రాకపో వడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీనికి కారణం మం డలంలోని ధనసరి సబ్‌స్టేషన్‌లో లోవోల్టేజ్ సమస్యతో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పాటు కరెంటు అప్ డౌన్ కావడంతో ధనసరి, కొత్తూరు, ఉప్పరపల్లి, విలేజి కేసముద్రంలతో పాటు తండాలలో కరెంటు సమస్య అధికంగా ఉండడంతో రైతులు ఎన్నోసార్లు విద్యుత్ అధికారులకు, రాజకీయ నాయకులకు విన్నతించుకున్నా ఫలితం లేకుండా పోయిందని, ఇదుగో వస్తుంది, అదిగో వస్తుంది అంటూ త్వరలో మరో సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ హామీ ఇవ్వడంతో ప్రజలు ఆ దిశగా ఎదురుచూడడమే తప్ప ఆ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడిలాగే ఉన్నాయంటున్నారు మండల ప్రజలు. ప్రజలు కరెంటు సమస్య గురించి విద్యుత్ అధికారులను అడిగితే ఒకే సబ్‌స్టేషన్ ఉండడంవల్ల అందులో భాగంగా ఇక్కడ వ్యవసాయ మార్కెట్ పెద్దది కావడంతో అనేక మిల్లులు ఉండడంతో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల లోవోల్టేజ్ సమస్యతో వ్యాపారస్తుల బిల్లులు కూడా వారు బిగించుకున్న మోటార్లు కాలిపోవడం జరుగుతుందని, అలాగే రైతులు పండించుకునే పంట పొలాల మోటర్లు కాడా పాడవుతున్నాయని లోవోల్టేజ్ ప్రాబ్లంతో గ్రామాల్లో ప్యాన్లు, కూలర్లు, ఇతర మిషనరీలు కూడా చెడిపోతున్నాయని దీనికి కారణం లోవోల్జేజి సమస్యేనని అంటున్నారు. మరొక సబ్‌స్టేషన్ ప్రారంభించినట్లయితే ఎలాంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని, ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేయవచ్చని అధికారులు అంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు రాజకీయనాయకులు కేసముద్రం మండల విద్యుత్ అంతరాయంపై ఆలోచించి రైతులు ఇటు వ్యాపారుస్తుల భాధలను పట్టించుకొని సబ్‌స్టేషన్‌ని మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలో ప్రతి రోజు విద్యుత్ సరఫరాకు 40, 50సార్లు అంతరాయం ఏర్పడుతున్నదని దీని వల్ల మోటార్లు, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోతున్నాయని ఆరోపిస్తున్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

*దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు జిల్లా రెజ్లింగ్ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. ప్రతి క్రీడాకారుడు తమ ప్రతిభను కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, కోశాధికారి కందికొండ రాజు, కోచ్ ఇటుకాల దేవేందర్, పీడీ ఐలయ్యలు పాల్గొన్నారు.




## గడ్డివామి దగ్ధం

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో పీరాల కొమురయ్యకు చెందిన గడ్డివామి ప్రమాద వశాత్తు దగ్దమైన సంఘటన గురువారం జరిగింది. తమ ఇంటికీ సమీపంలో పాడి గేదెల కోసం ఖరీదు చేసి నిల్వ ఉంచిన గడ్డివామికి గురువారం సాయంత్రం ప్రమాద వశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. దీనిని గమనించిన వెంటనే స్థానికులు నీళ్లు పోసి చల్లార్చే ప్రయత్నం చేసారు. ఈలోగా ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేయడంతో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది దగ్దమవుతున్న గడ్డివామి మంటలను ఆర్పివేసారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను ఎజెన్సీ మండలాల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని గూడూరు సిఐ బాబురావు కోరారు. ఎస్‌ఎస్‌సి నుండి పిజి విద్యార్హతలు కలిగి ఉన్న నిరుద్యోగులందరికి వారి విద్యార్హతలను బట్టి ఈ జాబ్‌మేళాల్లో ఉద్యోగాలు దొరికే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో గూడూరు సర్కిల్‌లోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగ యువకులు తమ పేర్లను ఆయా పోలీస్‌స్టేషన్‌లలో నమోదు చేయించుకోవాలని సిఐ కోరారు. మేళాకు హాజరయ్యే యువకులకు పోలీసుల ఆధ్వర్యంలో ఆరోజు రవాణా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

## పిఆర్టీయు టిఎస్ జిల్లా కమిటీలో 12 మందికి చోటు

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

పిఆర్టీయు టిఎస్ జిల్లా కమిటీలో గూడూరు మండలానికి చెందిన 12 మంది ఉపాధ్యాయులకు చోటు దక్కిందని ఆ సంఘం మండలశాఖ ప్రకటించింది. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఊక లక్ష్మయ్య, షహీద్‌అలీ, బాలమురళీధర్, వాంకుడోతు రాముడు, బి రేణుక, పి సునీత, జిల్లా ఉపాధ్యక్షులుగా పి లక్ష్మీనారాయణ, ఎ హిమవతి, జిల్లా కార్యదర్శులుగా పొనుక విజయ్‌కుమార్, తొగరు కమలాకర్‌రెడ్డి, దిడ్డి అనిల్‌కుమార్, నన్నపు శ్రీధర్‌లను నియమించినట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి విఓ సాయం

*గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన బందెల యమున రెండు రోజుల క్రితం మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను స్థానిక సాయిలక్ష్మీ గ్రామైక్యసంఘం ప్రతినిధులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా విఓ పక్షాన రూ.5 వేల ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రవీందర్, సిసి కందిక రమేష్, విఓఎ శ్రీలత, గ్రామైక్యసంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెవుల స్పందన, స్వప్న పాల్గొన్నారు.

## జమలాపురం దర్గాలో గంధం పండుగ

*కేసముద్రం, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



కేసముద్రంలోని జమలాపురం దర్గాలో గురువారం గంధం పండ ుగ ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు హజ్రత్ ఖాజా హసన్ బాబా సమాధి వద్ద ప్రత్యేక ప్రా ర్థనలు నిర్వహించారు. గురువు యొక్క మహిమలను కీర్తిస్తూ భ క్తులు సలాం, ఫాతేహాలు పరి ంచారు. గంధం పండుగ సం దర ్భంగా వంద మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దర్గా పీఠాధిపతి కాజా నసీరుద్దీన్‌చిష్టీ, , ఖుత , వ జీం ్చిష్టి, యా కుబ్‌చిష్టి, నవా బ్‌చిష్టి, నసీర్‌చిష్టి, సర్వర్‌చిష్టి, ఫయాజ్‌గౌస్‌చిష్టి, సాజిద్, వహాద్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లాలో సన్నరకం వరి సాగు 60 శాతం పెరుగుదల**

**500 రూపాయల బోనస్‌పైన రైతుల ఆశలు**

**ధాన్యం కొనుగోలులో అవకతవకలకు అవకాశం ఇవ్వద్దన్న మంత్రి సీతక్క**


**జిల్లా వ్యాప్తంగా 173 కొనుగోలు కేంద్రాలకు ప్రతిపాదనలున్నాయన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు జిల్లా ప్రభాతవార్త :**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా ఐటిడిఏ ఏటూరునాగారం కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్, అపాయింట్‌మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి, హైదరాబాద్‌లోని సచివాయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్నరకం ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లాలో పటిష్ట పర్యవేక్షణ తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాలపై ఆ సీరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్నరకం ధాన్యం బస్తాలపై తప్పనిసరిగా కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు అందుబాటులో ఉండేలా కమీషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలినళ్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్నరకం ధాన్యం గుర్తింపు ప్రక్కాగా జరిగేలా చూడాలన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతిరోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర రాష్ట్రాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. తాళ్లు, తరుగు అంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతిరోజు కలెక్టర్లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీఎంఓ అధికారులు సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యూలర్‌గా నివేదికలు అందించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి సీతక్క సంబంధిత అధికారుతో మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో సాగు చేసిన ధాన్యం వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొని దానికి తగిన విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే షెడ్యూల్ ప్రకారం అవసరమైన ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. హార్వెస్టర్ తప్పనిసరిగా ఫ్యానళ్ పెట్టి వాడాలని, దీనిని మోటార్ వెహికల్ ఇన్స్‌ఫెక్టర్ పరిశీలించాలని అన్నారు. టార్పాలిన్‌లు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర గన్నీ సంచులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాల కొనుగోలు కేంద్రాల వద్ద



షెడ్యూల్ కావాలని అన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్టులు అప్రమత్తం కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రావద్దని అన్నారు.

**జిల్లా వ్యాప్తంగా 173 కొనుగోలు కేంద్రాలకు ప్రతిపాదనలు**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 173 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో అవసరాలను పరిశీలించి మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారం రోజులలో సిద్ధం చేయాలని అన్నారు. సన్నరకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతు విస్తీర్ణంలో సాగు చేసిన సన్నరకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ షహ పైసూల్ హుస్సేని, డిఎం డిసిఎస్ఓ రాంపతి, డిఈఓ పాణిని, ఆర్డీఓ సిరాజ్ ఉర్ రహమత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలు చేయాలి

**ధాన్యం కొనుగోలుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టర్లు, అధికారులతో సీఎం రేవంత్ ఆదేశాలు**

**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త**

పక్కా కార్యచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి, హైదరాబాద్‌లోని సచివలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్ల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రీ.ప్రావీణ్య, కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్‌కిషోర్‌ఝూ, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డిలు, జిల్లా సమీకృత కార్యాలయం వి.సి.హాల్ నుండి పాల్గొన్నారు. సీఎం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. ఏడు వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు.



## పక్కా కార్యాచరణతో ఖరీఫ్‌సీజన్ ధాన్యం కొనుగోలు చేయాలి

**దసరా కంటే ముందే టీచర్ల నియామకం పూర్తి చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**మహబూబాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌లతో మాట్లాడుతూ 7వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుండి సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలుకు వేరువేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాలపై సిరియల్ నెంబర్ వేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గన్నిబ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే విధంగా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిఎంఓ అధికారుల సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని రెగ్యులర్‌గా నివేదికలు అందించాలని అన్నారు. 11,062టీచర్ల భర్తి కోసం డిఎస్సి పరీక్ష నిర్వహించి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి ఇప్పటి వరకు 9090 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరిగిందన్నారు. దసరా కంటే ముందే టీచర్ల నియామకం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్లు దీనిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈవో రాజేశ్వర్, డిఎంఓ వెంకటేశ్వర్లు, డిఆర్డివో మధుసూదన్ రాజు, విజయ్‌కుమార్, డిహెచ్ఓ మరియన్న తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం, ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర, ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364